RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 293 శనివారం 24 - 05 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## కవిత మరో షర్మిల కాబోతుందా?



**సీఎం రేవంతే ఆ లెటర్ రాయించారేమో**

**ఎంపీ రఘునందర్ హాట్ కామెంట్స్**

**బీజేపీ విషయంలో కవిత వాస్తవాలే మాట్లాడింది**

**బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత ఆరు పేజీల లేఖ రాశారు. ఈ లేఖలో బీఆర్ఎస్ రజతోత్సవ సభలో బీజేపీ గురించి మీరు తక్కువగా మాట్లాడటంతో భవిష్యత్తు లో బీజేపీ, బీఆర్ఎస్ కలిసిపోతాయన్న ఊహాగానాలను కొందరు మొదలు పెట్టారని పేర్కొన్నారు. అంతేకాక పలు అంశాలపై లేఖలో ఆమె ప్రస్తావించారు. అయితే, ఈ లేఖపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు స్పందిస్తూ ఆసక్తికర కామెంట్స్ చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో కవిత మరో షర్మిల కాబోతోందన్న అనుమానం తెలంగాణ సమాజం నుంచి వస్తుంది. ఇది కుటుంబ పంచాయితీనా..?

- మిగతా 2 లో

## హైదరాబాద్‌లో కొవిడ్ కలకలం




ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి వల్లీ వచ్చింది. తెలంగాణలో కొవిడ్ కలకలం రేపింది. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో కొవిడ్ కేసు నమోదయింది. కూకట్‌పల్లిలో ఓ డాక్టర్‌కు కొవిడ్ పాజిటివ్ నిర్ధరణ అయింది.

# కేంద్ర సర్కారుతో కలిసి పనిచేస్తా



- ఎవరేమి అనుకున్నా తనకేం ఇబ్బంది లేదు
- మోదీని ఒక్కసారి కాదు 50 సార్లైనా కలుస్తాం
- పస్తాపూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి
- ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు.. ఎన్నికల తర్వాత అభివృద్ధి చేయడమే నా లక్ష్యం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎవరేమి అనుకున్నా తనకేం ఇబ్బంది లేదని తెలిపారు. సంగారెడ్డి జిల్లాలోని పస్తాపూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. "మీ అందరూ అండగా నిలబడండి.. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యతను నేను తీసుకుంటాను. నేను మళ్లీ ఒక్కసారి చెబుతున్నా.. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు.. ఎన్నికల తర్వాత అభివృద్ధి చేయడమే నా లక్ష్యం. కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకుంటాం.. నరేంద్ర మోదీని ఒక్కసారి కాదు 50 సార్లు అయినా కలుస్తాం. మనకు రావాల్సిన నిధులు తెచ్చుకుంటాం. తీసుకోవాల్సిన అనుమతులు తీసుకొస్తాం. ఎందుకంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించుకున్నప్పుడే.. కలిసి మెలిసి పని చేసినప్పుడే రాష్ట్రాభివృద్ధి జరుగుతుంది. కేంద్ర సర్కారు మీద అలిగి అప్పట్లో కేసీఆర్ ఫాంహౌస్‌లో

- మిగతా 2 లో

## ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేసేది పాకిస్థాన్

- ఆపరేషన్ సిందూర్‌తో ఆ విషయం తెలిసిపోయింది
- పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోంది
- దాయాది దేశంపై తీవ్ర విమర్శలు
- ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశాం
- పాకిస్థాన్ ఆర్మీ స్థావరాలు, పౌరులు, వైమానికస్థావరాన్ని లక్ష్యంగా చేసుకోలేదు



భారత్‌లో ఉగ్రవాదం పూర్తిగా పాకిస్థాన్ స్పాన్సర్ చేసినదే అనే వాస్తవాన్ని 'ఆపరేషన్ సిందూర్' బయటపెట్టిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో బీఎస్ఎఫ్ తన సామర్థ్యాన్ని నిరూపించుకుందని, పాక్ దుష్ట కార్యకలాపాలను అడ్డుకుందని తెలిపారు. ఢిల్లీలో బీఎస్ఎఫ్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. "ఆపరేషన్

- మిగతా 2 లో

# ఆపిల్‌కు ట్రంప్ వార్నింగ్

- ఐఫోన్లు అమెరికాలోనే తయారుకావాలి, లేదంటే 25% సుంకం
- అమెరికాలో అమ్మే ఐఫోన్లు అక్కడే తయారవ్వాలని ట్రంప్ స్పష్టం
- భారత్ లేదా ఇతర దేశాల్లో తయారు చేస్తే 25% సుంకం తప్పదని వార్నింగ్
- టిమ్ కుక్‌కు ఈ విషయం ముందే చెప్పానన్న ట్రంప్
- భారత్‌లో ఆపిల్ ఉత్పత్తి పెంపుపై ట్రంప్ తీవ్ర అసంతృప్తి
- ట్రంప్ వ్యాఖ్యలతో ఆపిల్ షేర్లు 3% పైగా పతనం



అమెరికాలో విక్రయించే ఐఫోన్‌లను భారత్‌లో గానీ, మరే ఇతర దేశంలో గానీ కాకుండా అమెరికాలోనే తయారు చేయాలని, లేదంటే కనీసం 25 శాతం సుంకం చెల్లించాల్సి వస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆపిల్ సీఈఓ టిమ్ కుక్‌ను గట్టిగా హెచ్చరించారు. ఈ పరిణామం భారత్‌లో ఐఫోన్ల ఉత్పత్తిని పెంచాలనుకుంటున్న ఆపిల్ ప్రణాళికలకు ఆటంకం కలిగించేలా ఉంది. "అమెరికాలో అమ్ముడయ్యే ఆపిల్ ఐఫోన్లు భారత్‌లోనో,

- మిగతా 2 లో

## భారీ ప్రమాదాన్ని తప్పించుకున్న ఇండిగో విమానం



**విమానం ముక్కు భాగం దెబ్బతిన్నప్పటికీ పైలట్ చాకచక్యంగా వ్యవహరించి శ్రీనగర్‌లో సురక్షితంగా ల్యాండ్**

**విమానంలో 227 మంది ప్రయాణికులు**

**తీవ్ర భయాందోళనల ప్రయాణికులు గురయ్యారు**

ఢిల్లీ నుంచి శ్రీనగర్ వెళుతున్న ఇండిగో విమానం గగనతలంలో తీవ్రమైన కుదుపులకు లోనైంది. ప్రతికూల వాతావరణం కారణంగా ఈ పరిస్థితి తలెత్తగా, ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. విమానం ముక్కు భాగం దెబ్బతిన్నప్పటికీ పైలట్ చాకచక్యంగా వ్యవహరించి శ్రీనగర్‌లో సురక్షితంగా ల్యాండ్ చేశాడు. ఈ ఘటనలో పాకిస్థాన్

- మిగతా 2 లో

# జూన్ 2నమద్యం,మాంసం దుకాణాలు మూసివేయాలి

### ప్రజాదర్బార్‌లో రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్‌కు 'స్మై' ఫౌండేషన్ వినతి

**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** ప్రత్యేక తెలంగాణ సాధన కోసం ఆరు దశాబ్దాలకుపైగా అలుపెరగని పోరు జరిగిందని, ఈ ఉద్యమంలో ఎంతోమంది ప్రాణత్యాగాలకు సిద్ధపడితేనే రాష్ట్రం సిద్ధించిందని స్మై ఫౌండేషన్ పేర్కొంది. అందువల్ల అమరవీరుల త్యాగాలతో నిర్మితమైన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినం రోజు జూన్ 2న మద్యం, మాంసం దుకాణాలు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని కోరింది. నాడు దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు సర్వం త్యజించారని, వారి జ్ఞాపకార్థంగా ఆగస్ట్ 15న, జనవరి 26న మద్యం, మాంసం దుకాణాలు మూసివేస్తున్నట్టు ఆనవాయితీని ఈ సందర్భంగా పేర్కొంది. ఈ నేపథ్యంలో జూన్ 2న కూడా మద్యం, మాంసం షాపులను బంద్ చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజాదర్బార్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డికి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రెసిడెంట్ వై సంజీవ కుమార్ మాట్లాడుతూ.. ఈ చర్యలు తీసుకుంటే అమరులకు ఘన నివాళులు అర్పించినట్టవుతుందని అన్నారు. రాష్ట్ర చరిత్ర, ఉద్యమాలు, సాకారమైన సందర్భాలను ప్రతి తరానికీ తెలియజేసేవిధంగా పాఠ్యాంశాల్లో చేర్చాలని కోరారు. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి, దేశం, రాష్ట్రం గురించి ప్రతి అంశం పట్ల వారికి అవగాహన పెంపొందించాలని, అందుకు జూన్ 2న ప్రతి పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధులతో పాటు తెలంగాణ కోసం కొట్లాడిన అమరుల గురించి కూడా ఈతరం పిల్లలకు తెలియాల్సిన అవశ్యకత ఉందన్నారు. ఇది ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవాలని విన్నవించారు. ఇప్పటికే 11 సంవత్సరాలు పూర్తయినా అమరుల త్యాగాలను ప్రతిబింబించేలా కచ్చితమైన చర్యలు చేపట్టక పోవడం బాధాకరమన్నారు. ప్రజాపాలనలో ప్రభుత్వం వెంటనే స్పందించి ఆరోజు మద్యం, మాంసం దుకాణాలు బంద్ చేయించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మంచి ఆలోచనను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినందుకు స్మై ఫౌండేషన్‌ను చిన్నారెడ్డి అభినందించారు.



## కరోనా కలకలం.. ఏపీలో మరో కేసు(ల




- 75 ఏళ్ల వృద్ధురాలికి కరోనా
- ఏపీలో కరోనా కేసులు క్రమ క్రమంగా పెరుగుతున్నాయి
- నిన్న విశాఖలో ఒక కొవిడ్ పాజిటివ్ కేసు తాజాగా కడప జిల్లాలో మరో కేసు
- మద్దెలపాలెంలోని పిఠాపురం కాలనీకి చెందిన 28 ఏళ్ల మహిళకు కొవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ

# కోకో రైతుల కోసం ప్రత్యేక చట్టం!



**అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర**

**కోకో రైతులతో మంత్రి అచ్చెన్నాయుడు ముఖాముఖి**

**ఉద్యాన పంటలపై అధికారులతో సమీక్ష**

**కంపెనీలు మార్కెట్ ధర ప్రకారం చెల్లించకుండా రైతులను వేధిస్తున్నాయి**

రాష్ట్రంలో ఏ ఒక్క రైతూ ఆత్మహత్య చేసుకోకూడదనే ఉద్దేశంతో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఏలూరు నగరంలో పర్యటించిన ఆయన కలెక్టరేట్‌లో ఉద్యాన పంటలపై అధికారులతో సమీక్షించారు. అనంతరం గోదావరి సమావేశ మందిరంలో కోకో రైతులతో నిర్వహించిన ముఖాముఖిలో మరో మంత్రి కొలుసు

## మొదటిపేజీ తరువాయి

# కేంద్ర సర్కారుతో కలిసి పనిచేస్తా



మొదటిపేజీ తరువాయి

పడుకుంటే ఏమైంది? ఇవాళ ఇంటికి పోయే పరిస్థితి వచ్చింది. అందుకే అట్లాంటి తప్పులు నేను చెయ్యదలుచుకోలేదు.ఎవరు ఏమనుకున్నా ఎన్నికలు వచ్చినప్పుడు ఎవరితోనైనా కొట్లాడతా. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మా మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో వార్డు మెంబర్ నుంచి పార్లమెంట్ మెంబర్ వరకు మన వాళ్లను గెలిపించుకోవడానికి నా శాయశక్తులా కష్టపడతా. నా రక్తాన్ని చెమటగా మార్చి మీకోసం పనిచేస్తా.రోజులో 24 గంటలు కార్యకర్తలని కాపాడుకుని ప్రజా ప్రతినిధులుగా గెలిపించుకునే బాధ్యత నాది. అదే సందర్భంలో నమ్మకంతో, విశ్వాసంతో ఓట్లు వేసిన ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి.. పారదర్శకమైన పరిపాలనను అందించాలి.ఇవాళ సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే రాష్ట్రానికి ఆదాయం రావాలి.. రాష్ట్రానికి ఆదాయం పెరగాలంటే ఐటీ, ఫార్మా ఇండస్ట్రీస్ తో పాటు ఇండస్ట్రియల్ పార్కులు రావాలి. పరిశ్రమలు వచ్చి పెట్టుబడులు పెట్టి మన నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు వచ్చి రాష్ట్ర ఆదాయం పెరిగితే.. దాన్ని పేదలకు పంచాలి అనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఇవన్నీ చేయాలంటే ప్రతిపక్షాలు సహా కేంద్ర ప్రభుత్వ సాయం కూడా కావాలి" అని అన్నారు.కాగా, "1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే ఒప్పందాలను విద్యుత్ శాఖతో చేయించి, అదానీ, అంబానీతో మన ఆడబిడ్డలు పోటీపడి వ్యాపారం చేసేటట్లు అవకాశం ఇచ్చాం. ఇవాళ అమ్మ ఆదర్శ పాఠశాల పేరు మీద గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పాఠశాలల అన్నీ కూడా ఆడబిడ్డలే నడిపించే విధంగా పాఠశాలల పెత్తనం ఇచ్చాం.మా ప్రభుత్వంలో ఇందిరమ్మను ఆదర్శంగా తీసుకుని, సోనియమ్మ నాయకత్వంలో ఆడబిడ్డను ఆర్థికంగా నిలబెట్టాలనుకుంటున్నాం. ఒక ఇంట్లో ఒక ఆడబిడ్డ ఆర్థికంగా నిలబడితే కుటుంబాన్ని నిలబెడుతుంది.. ఆ కుటుంబం బాగుపడుతుంది.. ఆ కుటుంబంలో పిల్లలు చదువుకుంటారు. కుటుంబ ఆత్మ గౌరవాన్ని నిలబెట్టాలంటే ఆడబిడ్డలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి. అందుకే ఇవాళ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మీ సోదరుడు మీ రేవంతన్న ఆడబిడ్డలకు మాట ఇస్తున్నాడు.. ఐదేళ్లలో కోటిమంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసే విధంగా వ్యాపారాలలో రాణించే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నాం" అని చెప్పారు.

# ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేసేది పాకిస్థాన్

మొదటిపేజీ తరువాయి

సిందూర్‌లో భాగంగా తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశాం. అయితే పాకిస్థాన్ ఆర్మీ స్థావరాలు, పౌరులు, వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకోలేదు. ఉగ్రవాదులను టార్గెట్ చేశాం. కానీ ఉగ్రవాదులపై దాడిని తనపై దాడిగా పాక్ భావించింది. అందుకే భారత పౌరులను టార్గెట్ చేసింది. అయినా మన వైమానిక రక్షణ వ్యవస్థ ముందు విజయం సాధించలేకపోయారు. పాక్ సైన్యం మాత్రం నిషేధిత ఉగ్రవాదుల అంత్యక్రియలకు హాజరై, టెర్రరిజానికి మద్దతు పలికింది. వారి చర్యలను ప్రపంచం మొత్తం చూసింది. ఉగ్రవాదుల వెనక ఎవరు ఉన్నారనే విషయం అన్ని దేశాలకు అర్థమైంది."

**మోదీ సంకల్పం, సైనికుల అద్భుత ప్రదర్శన వల్లే విజయం : అమిత్ షా**

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బలమైన రాజకీయ సంకల్పం, నిఘా సంస్థలు అందించిన కచ్చితమైన సమాచారం,



త్రివిధ దళాల అద్భుత ప్రదర్శన వల్లే ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయ్యిందని అమిత్ షా కొనియాడారు. భారత్ అనేక దశాబ్దాలుగా పాకిస్థాన్ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటోం దన్నారు. 2014కి ముందు దేశంలో చాలా ఉగ్రదాడుల జరిగినా, పాక్?కు సరైన సమాధానం ఇవ్వలేదని విమర్శించారు."2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చింది. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారు. ఈ తర్వాత ఉరిలో మన సైనికులపై ముష్కరులు దాడి చేశారు. వెంటనే సర్జికల్ స్ట్రైక్స్ చేశాం. ఆ తర్వాత పుల్వామా దాడి జరిగింది. దానికి ధీటైన సమాధానం ఇచ్చాం. ఇప్పుడు పహల్గాంలో మతం అడిగి మరి అమాయక పర్యటకులను చంపారు. అందుకే ఆపరేషన్ సిందూర్ చేపట్టాం""దేశం మొత్తం సాయుధ దళాలు, బీఎస్ఎఫ్ పట్ల గర్వంగా ఉంది. ఉద్రిక్తతల సమయంలో బీఎస్ఎఫ్ సరిహద్దును వదిలి వెళ్లలేదు. దేశ భద్రతలో బీఎస్ఎఫ్ పాత్ర ప్రశంసనీయం. బంగ్లాదేశ్?తో సహా అంతర్జాతీయ సరిహద్దులను కాపాడటంలో బీఎస్ఎఫ్ పాత్ర ఉంది. 1965-2025 వరకు దేశ ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలు అర్పించిన 2,000 మందికి పైగా సరిహద్దు గార్డులకు సెల్యూట్ చేస్తున్నా. ఆపరేషన్ సిందూర్ సమయంలో స్వదేశీ రక్షణ ఆయుధాల విజయాన్ని చూశాం. మోదీ నాయకత్వంలో స్వావలంబన వైపు కదులుతామని నేను కచ్చితంగా అనుకుంటున్నాను. పాకిస్థాన్, బంగ్లాదేశ్ తాలుక రెండు ముఖ్యమైన సరిహద్దులను బీఎస్ఎఫ్ కాపాడుతుంది" అని అమిత్ షా తెలిపారు.

# కేంద్ర మంత్రులతో చంద్రబాబు వరుస భేటీలు

మొదటిపేజీ తరువాయి

సాంకేతికత సలహాదారుగా ఇస్రో మాజీ ఛైర్మన్ డా.ఎస్. సోమనాథ్ నియామకం గురించి కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా తెలియజేశారు.ఆయన మార్గదర్శకత్వంలో అంతర్జాతీయంగా పోటీపడే అంతరిక్ష ఎకోసిస్టంను నిర్మించడంలో రాష్ట్ర ప్రయత్నాలకు ఈ నియామకం దిశానిర్దేశం చేస్తుందని వివరించారు. వ్యూహాత్మక స్థానం, పారిశ్రామిక బలం, భవిష్యత్తుకు సిద్ధమైన మౌలిక సదుపాయాలతో, భారతదేశ అంతరిక్ష రంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఆంధ్రప్రదేశ్ పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. కేంద్రం ఈ విప్లవాత్మక మార్పులను గుర్తించి, తగిన భాగస్వామ్యం కల్పిస్తుందనే ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు.అంతకుముందు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను సీఎం కలిశారు. ఈ సమావేశంలో పోలవరం - బనకచెర్ల అనుసంధాన ప్రాజెక్టు ప్రతిపాదనను సమర్పించారు. గోదావరి వరద నీటిని ఏపీలోని కరువు పీడిత ప్రాంతాలకు మళ్లించడమే ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు లక్ష్యం. జల్ జీవన్, బ్లూ రివల్యూషన్, మేక్ ఇన్ ఇండియా వంటి జాతీయ మిషన్ల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత దిగువ రాష్ట్రంగా మిగులు జలాలపై ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న హక్కును కూడా ఈ సందర్భంగా సీఎం వెల్లడించారు. పోలవరం-బనకచెర్ల అనుసంధాన ప్రాజెక్టుకు సంబంధించిన వివరాల డీపీఆర్ త్వరలో సమర్పిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పనులను త్వరగా ముందుకు తీసుకెళ్లడానికి తక్షణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్రమంత్రిని సీఎం చంద్రబాబు అభ్యర్థించారు.కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషీతో సీఎం సమావేశమై... ఏపీలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు సహకారంపై చర్చించారు. పీఎం సూర్యఘర్ యోజన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు సోలార్ రూఫ్



టాప్ కేటాయింపులు ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరారు. కేంద్రం సహకరిస్తే పునరుద్పాదన ఇంధన వినియోగంలో ఏపీ.భవిష్యత్‌లో దేశానికి మార్గనిర్దేశం చేయగలదని అన్నారు. ఆపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయిన సీఎం చంద్రబాబు.. ఏపీలో వ్యూహాత్మక రక్షణ, ఏరో స్పేస్ ప్రాజెక్టులపై చర్చించారు.

# కరోనా కలకలం.. ఏపీలో మరో కేసు

మొదటిపేజీ తరువాయి

ఏపీలో కరోనా కేసులు క్రమ క్రమంగా పెరుగుతున్నాయి. నిన్న విశాఖలో ఒక కొవిడ్ పాజిటివ్ కేసు నమోదు అవగా.. తాజాగా కడప జిల్లాలో మరో కేసు వచ్చింది.కరోనా కేసులు నమోదు కలకలం రేపుతోంది. కడపలో కరోనా పాజిటివ్ కేసు నమోదు అయ్యింది. నంద్యాల జిల్లా చాగలమర్రికి చెందిన 75 ఏళ్ల మహిళ అనారోగ్యంతో రెండు రోజుల క్రితం కడప రిమ్స్‌లో చేరింది. వృద్ధురాలికి తీవ్ర జ్వరం ఉండటంతో అనుమానించిన వైద్యులు గత రాత్రి కరోనా పరీక్షలు చేశారు. ఈ నేపథ్యంలో ఆమెకు కరోనా సోకినట్లు రిమ్స్ వైద్యులు తేల్చారు. వృద్ధురాలికి వైద్యులు చికిత్స అందజేస్తున్నారు. ఇక కడప జిల్లాలో మరోసారి మొదటిగా ఒక కరోనా కేసు వెలుగులోకి రావడంతో జిల్లా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక నిన్న విశాఖలో ఓ మహిళకు కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో ఏపీలో ఇప్పటి వరకు రెండు కరోనా కేసులు నమోదు అయ్యాయి.విశాఖలో వివాహితకు కరోనా పాజిటివ్ అని తేలింది. మద్దెలపాలెంలోని పిఠాపురం కాలనీకి చెందిన 28 ఏళ్ల



మహిళకు కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. వివాహిత చలి జ్వరం, తీవ్రమైన దగ్గుతో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరగా.. వైద్య పరీక్షల్లో కోవిడ్ 19గా నిర్ధారణ అయ్యింది. దీంతో ఆరోగ్య శాఖ అధికారులు కేజీహెచ్‌లో మరోసారి శాంపిల్‌ను పరీక్షించగా అది కూడా పాజిటివ్ గానే నిర్ధారణ అయ్యింది. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉండగా వైద్యులు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేయగా హోం ఐసోలేషన్‌లో ఉంచారు.ఆ వెంటనే ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. మద్దెలపాలెంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. వివాహిత కుటుంబ సభ్యులందరికీ కరోనా పరీక్షలు నిర్వహించేందుకు నమూనాలు సేకరించి కేజీహెచ్‌కు పంపించారు. వారందరూ కూడా హోం ఐసోలేషన్‌లో ఉండాలని వైద్యులు సూచించారు. కాగా.. ఇప్పటికే ఏపీ వైద్య ఆరోగ్య శాఖ కరోనాకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన ఆదేశాలిచ్చింది. గ్రూప్‌గా ఉన్న చోట తిరగవద్దు అంటూ పలు ఆదేశాలను ఈనెల 21నే వైద్య ఆరోగ్య శాఖ ఇచ్చింది.ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మాస్కులు కచ్చితంగా వాడాలని పేర్కొంది. అలాగే చలి జ్వరం , దగ్గు, అలసట, గొంతునొప్పి, రుచి-వాసన కోల్పోవడం, తలనొప్పి, కండరాల నొప్పులు, బాడీ పెయిన్స్, ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, వికారం, వాంతులు, విరోచనాలు ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. రైల్వేస్టేషన్లు , బస్టాండ్లు విమానాశ్రయాలు వంటి వాటిలో కోవిడ్ నిబంధనలు పాటించాలని ఏపీ ఆరోగ్య శాఖ ఆదేశాలు జారీ చేసింది.

# ఆపిల్‌కు ట్రంప్ వార్నింగ్

మొదటిపేజీ తరువాయి

మరే ఇతర దేశంలోనో కాకుండా అమెరికాలోనే తయారు కావాలని నేను చాలా కాలం క్రితమే టిమ్ కుక్‌కు తెలియజేశాను" అని ట్రంప్ శుక్రవారం తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఒకవేళ అలా జరగని పక్షంలో, ఆపిల్ సంస్థ అమెరికాకు కనీసం 25 శాతం సుంకం చెల్లించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ వార్తల నేపథ్యంలో ప్రీమార్కెట్ ట్రేడింగ్‌లో ఐఫోన్ తయారీ సంస్థ ఆపిల్ షేర్లు 3 శాతానికి పైగా పడిపోయాయి.చైనాపై ట్రంప్ విధించిన సుంకాల నేపథ్యంలో, ఆపిల్ సంస్థ తమ సరఫరా వ్యవస్థలను సర్దుబాటు చేసుకుంటూ ఐఫోన్ తయారీని భారత్‌కు మార్చాలని చూస్తోంది. ఈ ప్రణాళికే అమెరికా అధ్యక్షుడికి తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. గతవారం తన మధ్యప్రాచ్య పర్యటన సందర్భంగా కూడా ట్రంప్ ఈ విషయాన్ని ప్రస్తావించారు. "నిన్న నాకు టిమ్ కుక్‌తో చిన్న సమస్య వచ్చింది. ఆయన భారత్‌లో భారీగా ఉత్పత్తి చేస్తున్నారు. మీరు భారత్‌లో ఉత్పత్తి చేయడం నాకు ఇష్టం లేదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. తమ చర్చల ఫలితంగా, ఆపిల్ అమెరికాలో ఉత్పత్తిని పెంచుతుందని ట్రంప్ తెలిపారు.ట్రంప్ తాజా వ్యాఖ్యలు, సుంకాలు మరియు భౌగోళిక రాజకీయ ఆందోళనల నేపథ్యంలో చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకునేందుకు వచ్చే ఏడాది చివరి నాటికి అమెరికాకు అవసరమైన ఐఫోన్లలో అధిక భాగాన్ని భారత్ నుంచి సేకరించాలన్న ఆపిల్ ప్రణాళికకు అడ్డంకిగా మారాయి. ఆపిల్ ప్రస్తుతం చాలా వరకు ఐఫోన్‌లను చైనాలోనే తయారు చేస్తోంది. అమెరికాలో స్మార్ట్‌ఫోన్ల ఉత్పత్తిని చేపట్టడం లేదు.కఠినమైన కోవిడ్ లాక్‌డౌన్‌ల కారణంగా తమ అతిపెద్ద ప్లాంట్‌లో ఉత్పత్తిని దెబ్బతిన్నప్పటి నుంచి ఆపిల్, దాని సరఫరాదారులు ప్రపంచంలోని రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన చైనా నుంచి తమ



కార్యకలాపాలను వేగంగా తరలిస్తున్నారు. భారత్‌లో తయారవుతున్న ఐఫోన్లలో ఎక్కువ భాగం దక్షిణ భారతదేశంలోని ఫాక్స్‌కాన్ టెక్నాలజీ గ్రూప్ ఫ్యాక్టరీలో అసెంబుల్ అవుతున్నాయి. విస్ట్రాన్ కార్పొరేషన్ స్థానిక వ్యాపారాన్ని కొనుగోలు చేసి, పెగాట్రాన్ కార్పొరేషన్ కార్యకలాపాలను నిర్వహిస్తున్న టాటా గ్రూప్ ఎలక్ట్రానిక్స్ తయారీ విభాగం కూడా కీలక సరఫరాదారుగా ఉంది. టాటా, ఫాక్స్‌కాన్ సంస్థలు దక్షిణ భారతదేశంలో కొత్త ప్లాంట్లను నిర్మిస్తూ, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతున్నాయని బ్లూమ్‌బెర్గ్ న్యూస్ గతంలో నివేదించింది.మార్చి వరకు గత 12 నెలల్లో ఆపిల్ భారత్‌లో 22 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్‌లను అసెంబుల్ చేసింది. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఉత్పత్తిని దాదాపు 60 శాతం పెంచింది. ట్రంప్ తాజా హెచ్చరికలతో ఆపిల్ భవిష్యత్ వ్యూహాలు ఎలా మారతాయో చూడాలి.

## కోకో రైతుల కోసం ప్రత్యేక చట్టం!



రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. కోకో గింజలు కొనుగోలు చేసే కంపెనీలు కుమ్మక్కై అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర చెల్లించకుండా రైతులను వేధిస్తున్నాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కంపెనీలతో మాట్లాడిన మంత్రి అచ్చెన్న ఈ ఏడాది రైతుల వద్ద ఇప్పటి వరకూ ఉన్న మొత్తం కోకో గింజలు కొనుగోలు చేసేలా వారిని ఒప్పించారు. ఇకపై కోకో రైతులు ఇబ్బందులు పడకుండా వచ్చే ఏడాది నుంచి ఒక ప్రత్యేకమైన చట్టం తీసుకువచ్చి అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర వచ్చేలా చూస్తామని రైతులకు మంత్రి హామీ ఇచ్చారు.వైఎస్సార్సీపీ ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధి పేరుతో రైతులను మోసం చేసిందని ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఎక్కడ ఇబ్బంది ఉంటే అక్కడ కూటమి ప్రభుత్వం ఉంటుందని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు.

## కవిత మరో షర్మిల కాబోతుందా?



ఆస్తుల పంచాయతీనా..? వారసత్వ పంచాయతీనా..? అనేది తేలాల్సి ఉంది. బీఆర్ఎస్ ప్లీనరీలో కేసీఆర్ వారసుడు కేటీఆర్ అని చెప్పుకునే చెప్పారు. దీంతో కవిత కాంగ్రెస్ ఫోల్డర్ లోకి వెళ్ళిందా అనే అనుమానం ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కవితతో లేఖ రాయించారా అనే అనుమానం కూడా కలుగుతోందని రఘునందన్ రావు అన్నారు. ఇటీవల కేటీఆర్, హరీశ్ రావు సమావేశమై కవితను ఒంటరి చేస్తున్నారనే భావనతో తప్పని సరి పరిస్థితుల్లో కాంగ్రెస్ ఫోల్డర్ లోకి వెళ్లారన్న భావన కలుగుతుందని పేర్కొన్నారు.బీజేపీ విషయంలో కవిత వాస్తవాలే మాట్లాడింది. బీజేపీ రోజురోజుకూ తెలంగాణలో బలపడుతుంది. ఈ విషయాన్ని గమనించిన ముఖ్యమంత్రి గత ఎన్నికల్లో ప్రచారం చేసిన విధంగానే బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని కవితతో ప్రచారం చేయిస్తున్నారు. నాకున్న సమాచారం మేరకు.. కవితతో పార్టీ పెట్టించే అవకాశం ఉంది. ఆ తర్వాత షర్మిల కాంగ్రెస్ అధ్యక్షురాలు అయినట్లు కవిత కాంగ్రెస్ అధ్యక్షురాలో లేదా మరోకటి అవుతుంది. ఇది నేను అంటున్న మాట కాదు.. ఈ మధ్య బీఆర్ఎస్ సిద్ధాంతకర్త అని చెప్పుకునే వ్యక్తి చెప్పిన మాటలే. వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రాబోతోందని కవిత ఎండార్స్ చేసినందుకు కృతజ్ఞతలు అంటూ రఘునందన్ రావు అన్నారు.

## భారీ ప్రమాదాన్ని తప్పించుకున్న ఇండిగో విమానం



వైఖరి చర్చనీయాంశంగా మారింది.ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు చెందిన 6ఈ2142 విమానం 227 మంది ప్రయాణికులతో ఢిల్లీ నుంచి శ్రీనగర్‌కు బయలుదేరింది. విమానం గమ్యస్థానానికి సమీపిస్తున్న తరుణంలో, అమృత్‌సర్ మీదుగా ప్రయాణిస్తున్నప్పుడు అకస్మాత్తుగా వడగళ్ల వానతో కూడిన తుఫానులో చిక్కుకుంది. దీంతో విమానం గాల్లోనే తీవ్రమైన కుదుపులకు గురైంది.ఈ ఊహించని పరిణామంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళన చెందారు.వాతావరణం అత్యంత ప్రతికూలంగా మారడంతో విమాన పైలట్ తక్షణమే స్పందించాడు. సమీపంలోని లాహోర్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ)ను సంప్రదించి, తుఫాను నుంచి తప్పించుకునేందుకు తమ విమానాన్ని కొద్దిసేపు పాకిస్థాన్ గగనతలంలోకి అనుమతించాలని అభ్యర్థించారు. అయితే, పాకిస్థాన్ ఏటీసీ అధికారులు ఈ అభ్యర్థనను తిరస్కరించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం ఆధారంగా వార్తా సంస్థ పీటీఐ వెల్లడించింది. దీంతో పైలట్, ముందుగా నిర్దేశించిన మార్గంలోనే ప్రయాణాన్ని కొనసాగించి, తీవ్రమైన కుదుపులను తట్టుకుంటూ విమానాన్ని నడిపారు.సాయంత్రం 6:30 గంటల సమయంలో శ్రీనగర్ విమానాశ్రయంలో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కు అత్యవసర పరిస్థితిని వివరించిన అనంతరం పైలట్ విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేశాడు. ఈ ఘటనలో విమానం ముందు భాగంలోని ముక్కు (నోస్) దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

శనివారం 24 - 05 - 2025

# బాల్య వివాహాల నిర్మూలనకు పటిష్ట చర్యలు

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ /మే 23/తెలంగాణ సేన న్యూస్ :** జిల్లాలో బాల్యవివాహాలకు పూర్తి స్థాయిలో నియంత్రించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాల్యవివాహాల నిర్మూలన, లింగ నిర్ధారణ పరీక్షల నిషేధం, మాదక ద్రవ్యాల నిర్మూలన, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారం, ఇసుక అక్రమ రవాణా, మున్సిపల్ అంశాలు, రహదారి భద్రత, రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు పంపిణి తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో బాల్యవివాహాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు. గత రెండు సంవత్సరాలలో జిల్లాలో 29 బాల్య వివాహాలను అడ్డుకున్నట్లు చెప్పారు. బాల్య వివాహాలు జరుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, బాల్య వివాహాలను ప్రోత్సహించినవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తరచూ గ్రామాలను సందర్శిస్తూ మళ్ళీ వివాహం జరపకుండా చూడాలన్నారు. సంబంధిత బాలబాలికలకు మెరుగైన విద్యను అందించాలన్నారు. జిల్లాలో స్కానింగ్ కేంద్రాలు, రోగ నిర్ధారణ పరీక్షల కేంద్రాలను తనిఖీలు చేస్తూ, కేంద్రాలలో పనిచేస్తున్న వారి అర్హత పత్రాలను వైద్య శాఖ అధికారులు సరిచూడాలన్నారు. స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు జరిపేవారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆర్ఎంపి లు ప్రథమ చికిత్స తప్ప, ఏ ఇతర చికిత్సలను చేయకుండా నియంత్రించాలని ఆదేశించారు. నిర్మల్ జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గంజాయి, నాటు సారా ఇతర నిషేధిత పదార్థాల అక్రమ రవాణాను గుర్తించి, కేసులు నమోదు చేయాలన్నారు. విద్యా సంస్థల 400 మీటర్ల పరిధిలో గుట్కా, సిగరెట్ అమ్మకాలను నిషేధించాలని అన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా విద్యా సంస్థల్లో అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, అధిక ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించాలన్నారు. తరచూ ప్రమాదాలు సంభవించే ప్రదేశాల్లో సూచికల బోర్డులు, వేగ నియంత్రణ చర్యలు ఏర్పాటు చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేసి ప్రమాదాలు నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం కేసుల విచారణ వేగవంతంగా ఉండాలన్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించారు. నకిలీ వ్యవసాయ విత్తనాల అమ్మకానికి అడ్డుకట్ట వేయాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఎరువులు, విత్తనాల దుకాణాలు తనిఖీలు చేయాలనీ అన్నారు. విత్తనాల నాణ్యతపై అనుమానాలు ఉంటే నాణ్యతా పరీక్షలకు పంపాలని, నిషేధించిన విత్తనాలు, పురుగుల మందుల వాడకంపై నిషేధం పకడ్బందీగా అమలు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు, పురుగుల మందులు విక్రయించిన దుకాణదారులు, డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నియంత్రించాలని, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. అక్రమంగా ఇసుక త్రవ్వకాలు చేపట్టినా, నిల్వ ఉంచిన, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత రాకుండా చూడాలన్నారు. గృహ, ఇతర నిర్మాణాల అవసరాలకు రుసుములు చెల్లించి, రసీదులు పొందిన వారికి మాత్రమే ఇసుకను సరఫరా చేయాలన్నారు. అనంతరం ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, బాల్య వివాహాలను నిరోధించడానికి సంక్షేమ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని అన్నారు. బాల్యవివాహాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామని, త్వరలోనే ట్రాఫిక్, మహిళా పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టామని, ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ మత్తుపదార్థాల వాడకాన్ని పూర్తిగా నిరోధిస్తామని తెలిపారు. గంజా, నిషేదిత మత్తుపదార్థాలు వినియోగించిన, రవాణా చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 100 లేదా 8712659599 నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం గంజా, నిషేదిత మత్తుపదార్థాల నిషేధంపై అధికారులతో కలిసి పోస్టర్లను కలెక్టర్, ఎస్పీ లు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, అదనపు ఎస్పీలు అవినాష్ కుమార్, రాజేష్ మీనా, ఉపేంద్ర రెడ్డి, సంక్షేమ, వైద్యారోగ్య, పోలీసు, అబ్కారీ, ఆర్ అండ్ బి, మున్సిపల్, రెవెన్యూ, వ్యవసాయ, విద్యా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక బస్సు సర్వీసులు



**నిర్మల్/మే 23/తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ బస్టాండ్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు బస్సు.నిర్మల్ బస్టాండ్ నుండి కలెక్టర్ ఆఫీస్ మహాలక్ష్మి మందిర్ మహాలక్ష్మి వాడ వరకు పల్లెవెలుగు బస్సు నడుపుతున్నట్లు డిపోమేనేజర్ కే పండరి తెలిపారు. ఈ బస్సు ప్రతి రోజు ఉదయం 10.15 ని!!లకు నిర్మల్ బస్టాండ్ నుండి బయలు దేరి కలెక్టర్ ఆఫీస్ గుండా మహాలక్ష్మి వాడ వరకు వెళ్తుందని తిరిగి సాయంత్రం 5 గం!!లకు కలెక్టర్ ఆఫీస్ ముందర ఉంటుందని,ఛార్జి 20/- రూ!! లు ఉంటుందని ఈ బస్సుకు మహాలక్ష్మి టికెట్ వర్తిస్తుంది. మహిళా ప్రయాణికులు ఆధార్ కార్డ్ లేదాఎలెక్షన్ కార్డ్ చూయించి ఉచిత ప్రయాణం చేయవచ్చని డిపోమేనేజర్ సూచించారు. కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులు మహాలక్ష్మి వాడ ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని డిపోమేనేజర్ తెలిపారు.

# గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచారం గ్రామంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ తల్లి నూతన దేవాలయం నిర్మించి గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం గత రెండు రోజులుగా వైభవంగా నిర్వహిస్తున్నారు శుక్రవారం ఆలయ ప్రాంగణంలో హెూమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్నప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం అధ్యక్షుడు నీలం కుమార్ మాట్లాడుతూ గంగమ్మ తల్లి అనుగ్రహంతో అందరూ బాగుండాలని గంగ పుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ తల్లి నూతన దేవాలయం నిర్మించి గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అందరి సహాయ సలహాలతో నిర్వహించడం జరుగుతుందని,శనివారం అమ్మవారి ప్రతిష్ఠ, అమ్మవారి కళ్యాణం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృప కటాక్షాలు పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షుడు శీలం కుమార్, ఉపాధ్యక్షుడు శీలం నర్సింగరావు, కార్యదర్శి శీలం నర్సింలు, శీలం శ్రీనివాస్, శీలం రాజు, ఎర్రబోయిన రాజు, ఎర్రబోయిన ప్రభాకర్, శీలం యాదగిరి, ఎర్రబోయిన నర్సింగరావు, ఇస్తారి, బాలయ్య, పోషయ్య, శీలం రాజయ్య, నాచారం గ్రామస్తులు, గంగ పుత్ర సంఘం సభ్యులు, యువకులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన అనిల్ రెడ్డి




**తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని శుక్రవారం హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసిన యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ మా అభిమాన నాయకుడు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా వారి నివాసంలో కలిసి శాలువతో సత్కరించి, పూలబోకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగిందని అన్నారు వారితో పాటు గజ్వేల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నందకుమార్,యువజన కాంగ్రెస్ నాయకులు ముకుంద్ రెడ్డి,వెంకటేష్,భాస్కర్,శ్రీకాంత్, గణేష్ తదితరులు ఉన్నారు.

# రేవంత్ పథకాలు ఫెయిల్యూర్ కు కారణం ఏంటి..!!

## స్థానిక సంస్థాల ఎన్నికలు జరపకపోవడమే కారణమా?

## వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ

9848559863



**నిర్మల్/మే 23/తెలంగాణ సేన న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అరు గ్యారంటీ పథకాలు,సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్ర ప్రజలపై పన్నులు, వడ్డీలు, నిత్యవసర సరుకుల, విద్యుత్ ఛార్జీలు, బస్ చార్జీలు పెంచకుండా ప్రభుత్వాన్ని నడుపుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫెయిల్యూర్ అయినట్లేనా!? ఎందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పై ఇంత తొందరగా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రధాన ప్రతిపక్ష నాయకులు ప్రజలను క్యాచ్ చేసుకొని రేవంత్ రెడ్డి పైనే అనే విమర్శల అస్త్రాలు ప్రయోగిస్తు, రేవంత్ ప్రభుత్వం ఫెయిల్యూర్ అయిందని రోజు రోజుకు ప్రచారం చేస్తూ, ఇమేజ్ డ్యామేజ్ చేస్తుంటే మంత్రులు కౌంటర్ ఇవ్వడంలో ఇక్కడ ఫెయిల్యూర్ అయినట్లేనా! అసలు కాంగ్రెస్ ప్రభుత్వం చార్జీలు పెంచకపోవడమే ఫెయిల్యూర్ అయిందా..? ప్రజలపై పన్నుల భారం వేయకపోవడమే ఫెయిల్యూర్ అయిందా..!? ఇవన్నీ ఒకే ఎత్తయితే... రాష్ట్రంలో స్థానిక సంస్థాల ఎన్నికలు నిర్వహించక పోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్యూర్ అయింది. ముమ్మాటికి నిజమే అని పలువురు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

**సర్పంచులు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు.. లేకపోవడమే నా!!**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి 6 గ్యారెంటీ పథకాలే, ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ,గత కేసీఆర్ ప్రభుత్వ అప్పుల వడ్డీలు చెల్లిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేస్తూ, ప్రభుత్వ ఉద్యోగులను నియామకాలు చేపడుతూ, ఉద్యోగులకు ప్రతి నెల మొదటి వారంలోనే వేతనాలు చెల్లిస్తూ, ప్రజలకు కూడా ఇబ్బందులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుంది. ఈ పథకాలను ప్రచారం చేయాల్సింది ఎవరు..? కాంగ్రెస్ కార్యకర్తల..? లేక అధికారుల..? సర్పంచుల..? ఎంపీటీసీ, జడ్పిటిసిల..? అనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మిగిలింది. పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎందరు ఉన్న ప్రభుత్వ పథకాలు అమలు కాకపోవడానికి కారణం..? స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడమే..!! పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేది సర్పంచులు, ఎంపీటీసీ జెడ్పిటిసిలే, కావున ప్రతి గ్రామాలలో పథకాలను ప్రచారం చేస్తూ సవ్యంగా చేస్తారు. మరి అలాంటి పరిస్థితి రాష్ట్రంలో లేకపోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్యూర్ అయిందని పలువురు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ప్రతిపక్షాలను ఎదుర్కోవాలన్న ప్రతిపక్షాలను కట్టడి చేయాలన్న స్థానిక సంస్థలలో గెలుపొందిన సర్పంచులు జడ్పిటిసిలు ఎంపీటీసీలే ప్రధానంగా ప్రభుత్వానికి పునాది లాంటిది. పునాది లేనప్పుడు ప్రభుత్వం మనుగడ ఎలా సాగుతుందన్నదే ప్రశ్న..? ప్రభుత్వం మేల్కొని ఇప్పటికైనా స్థానిక సంస్థలను ఎంత తొందరగా నిర్వహిస్తే ప్రభుత్వం అంత బలపడుతుంది పథకాలు క్షేత్రస్థాయిలో బలంగా ప్రచారం జరిగి ప్రభుత్వం యొక్క పేరు ప్రతిష్టలు మరింత మెరుగుపడతాయి. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు లేకపోవడం ప్రతిపక్షాలకు ఓ అస్త్రంగా మారింది. కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలన్న , 14 ఫైనాన్స్ నిధులు రావాలన్నా కూడా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిందే. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న వాటిని ప్రచారంలో చేయడంలో ఫెయిల్యూర్ అవుతుందని మారుమూరు గ్రామీణ ప్రాంతాలలో కూడా ఇదే చర్చ జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో ప్రచారం చేయడంలో విఫ్లమాయారు. పార్టీలో అంతర్గత విభేదాలు కార్యకర్తలకు నాయకులకు మధ్య వ్యత్యాసం పెరగడం, కాంగ్రెస్ పార్టీ లో అంతర్గత సమస్యలపై దృష్టి సారించకపోవడం, ఇలా అనేక సమస్యలు పార్టీలో ఉండడం పట్ల రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను లోతుగా ప్రచారం చేయలేకపోతున్నారనేది విశ్లేషణ .

**ప్రభుత్వ పథకాలను ప్రచారంలో కాంగ్రెస్ విఫలం..?**

ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ కు 10 సంవత్సరాల తర్వాత అధికారంలోకి తెచ్చిన రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు సహకారం చేయట్లేదు అన్నదే ప్రశ్న. వచ్చిన అవకాశాన్ని వినిగించుకోవడంలో కాంగ్రెస్ కార్యకర్తలు ,నాయకులు పూర్తిగా విఫలం చెందారు. అంతర్గత కుమ్ములాట, నామినేటెడ్ పదవులు, పార్టీ పదవుల కోసమే పాకులాట తప్ప, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని సోయి, నాయకులకు, కార్యకర్తలకు లేకపోవడంతో ప్రభుత్వం ఫెయిల్యూర్ అవుతుంది . కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యక్తిగతంగా లబ్ది కోసం పాకులాలమే, కార్యకర్తలకు శాపంగా మారి ప్రచారం చేయలేకపోతున్నారు. నాయకుల మధ్య సమన్వయ లోపం కాంగ్రెస్ పథకాలకు ఎఫెక్ట్. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే తప్ప ప్రభుత్వం పథకాలు ప్రచారంలోకి వెళ్ళవు. ప్రతిపక్ష పార్టీలకు బలమైన అణుబాంబులు అందించినట్లే అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.



# తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ గా పరిగణించి కొనుగోలు చేయండి.




**నర్సంపేట తెలంగాణ సేన :** వరంగల్ జిల్లా కలెక్టర్ ను ఆదేశించిన సివిల్ సప్లై కమిషనర్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభ్యర్థన మేరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో ఉత్తర్వులు నర్సంపేట నియోజకవర్గంలో గత నాలుగైదు రోజులుగా కురిసిన వర్షానికి 4 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసిందని, తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ గా పరిగణించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని నిన్న ఉదయం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పౌరసరఫరాలు శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి విన్నవించారు. వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే ఈ రోజే ఉత్తర్వులు జారీ చేయాలని సివిల్ సప్లై కమిషనర్ని ఆదేశించడంతో కమిషనర్ నర్సంపేట తో పాటు వరంగల్ జిల్లాలో తడిసిన 6 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ గా పరిగణించి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కి ఆదేశాలు జారీ చేశారు.

# ఎస్ పి ఆర్ హిల్స్ క్రీడా ప్రాంగణం చుట్టూ అభివృద్ధి చేయాలంటూ సిపిఎం పార్టీ డిమాండ



**తెలంగాణ సేన న్యూస్ :** జూబ్లీహిల్స్ రహమత్ నగర్ ఎస్ పి ఆర్ హిల్స్ లోని క్రీడా ప్రాంగణం చుట్టూ ఫెన్సింగ్ వేసి , జూన్ నెల కూడా వస్తుంది కాబట్టి ఆహ్లాదకరంగా ఉండే విధంగా మొక్కలు కూడా నాటాలని, గ్రౌండ్ చుట్టుపక్కల హైమాస్ట్ వీధిలైట్లు వేయాలని, కొంత భాగాన్ని చిన్నపిల్లలు ఆడుకునే విధంగా పార్కు చేయాలని, మరి కొంత భాగాన్ని ఉదయాన్నే పెద్దలు నడిచే విధంగా వాకింగ్ ట్రాక్ కూడా ఏర్పాటు చేయాలని, అఖిలపక్ష నాయకులందరూ కూడా కలిసి, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో, యూసఫ్ గూడా డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ జకియా సుల్తాన్ మేడం గారికి, వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మరియు సిపిఎం పార్టీ నాయకులు సాయి శేషగిరిరావు మాట్లాడుతూ 2011లోనే రెవెన్యూ డిపార్ట్మెంట్ వాళ్లు 9 ఎకరాల 11 గుంటల భూమిని బ్యూటిఫికేషన్ కింద జిహెచ్ఎంసికి ఇచ్చారని, 15 సంవత్సరాలు కావస్తున్న జిహెచ్ఎంసి వారు ఆ ప్రాంతంలో ఎటువంటి బ్యూటిఫికేషన్ చర్యలు తీసుకోలే క పోయారని, కేవలం మట్టి తోటి ఆ గుంటను పూడ్చటం మాత్రం చేశారని ,స్థానిక ఎమ్మెల్యే చౌరవతోటి కొంత పైపై మెరుగులతోటి క్రీడా ప్రాంగణమని పేరు పెట్టి అన్ని మతాల వారి పండుగలు చేసుకోవడానికి, కొన్ని ఆటలు పోటీలు, ఈవెంట్లు ఇదే ప్రాంగణంలో పెట్టుకున్నారని, అంతేగాని పూర్తిస్థాయిలో దానిని ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయలేకపోయారని, గత సంవత్సరం సిపిఎం పార్టీ అదే ప్రాంతంలో ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టి, వినతి పత్రం ఇచ్చిన కూడా జిహెచ్ఎంసి అధికారులు డెవలప్మెంట్ చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. చివరికి ఆ క్రీడా ప్రాంగణం తాగుబోతులకు అడ్డాగా, చుట్టుపక్క ప్రాంతాల వాళ్ళ వాహనాలకు పార్కింగ్ చోటుగా మారిందని, వెంటనే అధికారులు పై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు టి సాయి శేషగిరిరావు, బాలయ్య, బి ఆర్ఎస్, పార్టీ నాయకులు వినోద్ కుమార్ గౌడ్, బిజెపి నాయకురాలు సుప్రియ గౌడ్, బీఎస్పీ నాయకుడు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కోడి వారి పెళ్లి సందడి

## రాపోలు ప్రభాకర్, సీనియర్ జర్నలిస్ట్



**చండూరు,తెలంగాణ సేన :** చండూరు మాజీ సర్పంచ్ యంగ్ అండ్ డైనమిక్ లీడర్ కోడిగిరి బాబు ద్వితీయ పుత్రిక ప్రత్యూష వివాహం సంగిశెట్టి సాయి కృష్ణతో శుక్రవారం ఉడుతల పల్లిలోని విజిఎల్ గార్డెన్లో అంగరంగ వైభవంగా జరిగింది. వివాహానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తోపాటు అతిరథ మహారథులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. బ్రహ్మోత్సవాలను తలపించే విధంగా వివాహ ఉత్సవం జరిగింది. నోరూరించే రుచులతో విందు ఏర్పాటు చేశారు. వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన వారందరికీ కోడిగిరి బాబు ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

# దయార్థ హృదయ స్వరూపుడు మంత్రి వెంకట్ రెడ్డి

## జన్మదినం సందర్భంగా పేదలకు, రోగులకు ,బ్రెడ్ పండ్లు పంపిణీ

## ఉమ్మడి జిల్లా అభివృద్ధి ప్రదాత కోమటిరెడ్డి

## పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్

## బడుగుల జీవితాలలో వెలుగులు నింపిన వెంకట్ రెడ్డి

## మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మే 23 :** ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కృషి చేసిన నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ అన్నారు మంత్రి జన్మదిన సందర్భంగా భువనగిరి ప్రభుత్వ జిల్లా కేంద్ర ఆసుపత్రి లో రోగులకు పేదలకు బ్రెడ్ లు ,పండ్లు పంపిణీ చేశారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో బడుగుల జీవితాలలో వెలుగులు నింపిన మంత్రి కోమటిరెడ్డి అని తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ తెలిపారు. ఆపదలో ఉన్న ప్రజలకు ఆపద్బు పేదల పెన్నిధి దయార్థ హృదయ స్వరూపుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. పేద విద్యార్థులను ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఉన్నతమైన చదువులు చదివించి, డాక్టర్ ల ను ఇంజనీర్ పైలట్లను చేసిన ఘనత కోమటిరెడ్డి కె దక్కుతుందని అన్నారు. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధిలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాత్ర కీలకమని అన్నారు. మహాత్మ గాంధీ యూనివర్సిటీ , బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్ట్, శ్రీశైలం సొరంగం మార్గం పనులు, బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రి కోసం భువనగిరి ఎంపీ గా ఉన్న సమయంలో 1300 కోట్లు నిధులు తీసుకొని వచ్చి ఆసుపత్రిని అభివృద్ధి చేయించడం జరిగింది అని తెలిపారు. రాష్ట్రంలో నాలుగు లైన్ ల రహదారులను మంజూరు చేయించారని, గౌరెల్లి టు భద్రాచలం వయా చత్తీస్గడ్ రోడ్లు వేయించడం మండల కేంద్రాలకు ఆర్ అండ్ బి శాఖ ద్వారా డబల్ రోడ్లు గ్రామీణ ప్రాంతాల రవాణా సౌకర్యం మెరుగు మరిచిన ఘనత వెంకట్ రెడ్డి కె దక్కుతుందని అన్నారు. లక్ష్మీనరసింహస్వామి ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉన్నతమైన పదులను అలంకరించాలని ఆ భగవంతుని కోరుకుం టున్నాట్లు నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు కైరవ కొండ వెంకటేష్, రాచమల్ల రమేష్ ,శిగ నరేష్ గౌడ్ ,రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్, పల్లెర్ల యాదగిరి, దాసరి మధు, గ్యాస్ చిన్న ,బండారు రవివర్ధన్, డాకురి ప్రకాష్, చిన్నగారి బలరాం, జువ్వాడి శ్రీధర్ గౌడ్, రషీద్ ,షానూర్, బట్టు మహేందర్ ,లింగం సత్తి, సాయి, ప్రభాకర్ ,గంగారం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇక్కడ రిటర్న్ గిఫ్ట్ ప్రత్యేకం

## క్వాలిటీ,క్వాంటిటీ విషయంలో నో కాంప్రమైజ్

## సాయిరాం ఫ్రెష్ చికెన్ సెంటర్ క్యూ కడుతున్న కస్టమర్






**చండూరు,తెలంగాణ సేన :** చండలోని కాస్తాల ఎక్స్ రోడ్డు వద్ద సాయిరాం ఫ్రెస్ చికెన్ సెంటర్ ఇటీవల స్థాపించారు. దీని ప్రోపరేటర్ వచ్చేసి చింతపల్లి రామ్ రెడ్డి ఈయనకు స్నేహ చికెన్ కంపెనీలో 15 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉంది. సాయిరాం ఫ్రెస్ చికెన్ సెంటర్ కి వచ్చే కస్టమర్లకు పేపర్ రేటుకు చికెన్ లభించడంతోపాటు కేజీ చికెన్ కు నాలుగు గుడ్లు ఇక్కడ రిటర్న్ గిఫ్ట్ గా కూడా ఇవ్వడం విశేషం. క్వాలిటీ క్వాంటిటీ విషయంలో ఎలాంటి రాజీ లేదు. దీంతో స్థానికంగా కస్టమర్ల నుంచి విశేష ఆదరణ లభిస్తుంది. రుచి,సుచి విషయంలో తాను ఎప్పుడు రాజీ పడనని ఆ విషయాన్ని కొనుగోలు చేశాక కస్టమర్లే చెబుతారంటూ ధీమాగా చెబుతున్నారు ప్రొప్రైటర్ చింతపల్లి రామ్ రెడ్డి. రిటైల్ అమ్మకాలతో పాటు హెూల్సేల్ ధరలకు కూడా ఇక్కడ చికెన్ లభిస్తుందని, వివాది శుభకార్యాలకు చికెన్ అందించడం జరుగుతుందని తెలిపారు. బైలర్ కోళ్ల తో పాటు నాటు కోళ్లు కూడా ఇక్కడ లభిస్తాయి. ఆర్డర్ల కొరకై 8500737954 కాల్ చేయండి.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కొత్తగూడ ఖానాపూర్ తెలంగాణ సేన :** మండలంలోని ఓటాయికి చెందిన బొల్లబోయిన పద్మ కుమార్ స్వామి దంపతులకు చెందిన ప్రథమ పుత్రిక చి,, ల, సౌ హేమలత ( సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ) వివాహం.. బండారి ఐలమ్మ మల్లయ్య దంపతులకు చెందిన ప్రథమ పుత్రుడు బండారి శివ యాదవ్ ( సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ) తో జరిగిన మూడుముళ్ల అనురాగ బంధం ఒకటైన శుభ ముహూర్తాన రెడ్డి పెద్ద రంగారెడ్డి గార్డెన్స్ ఖానాపూర్ లో నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ కొత్తగూడ బానోత్ విజయ రూప్సింగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి. దాడి కోటిలింగం ఓటాయి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు. శతకోటి మల్లేష్ యాదవ్. ధారావత్ నరసింహ మాజీ సర్పంచ్. మాలోతు రాములు. వల్లపు రంజిత్ జిల్లా ఓబీసీ నాయకులు పెండ్యాల సారంగపాణి గ్రామ కమిటీ అధ్యక్షులు. ఏ రాజ్ కుమార్. ల్యాదల్ల సోమ నరసయ్యలచ్చు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన పెద్ది



**నర్సంపేట తెలంగాణ సేన :** నర్సంపేట రూరల్ మండలం చంద్రయ్య పల్లె గ్రామ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జరుపుల వీరన్న గారి కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి, క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## రైతు కార్డు కోసం దరఖాస్తు చేసుకోండి పాలే మహేందర్



**తెలంగాణ సేన న్యూస్ :** రైతు కార్డ్ కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని మర్కుక్ మండల బిజెపి జనరల్ సెక్రెటరీ పాలే మహేందర్ అన్నారు శుక్రవారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో పాలే మహేందర్ మాట్లాడుతూ దేశ పౌరులకు ఆధార్ కార్డు ఎంత ముఖ్యమో, రైతుకు గుర్తింపు కార్డు అంతే అవసరం. కేంద్ర ప్రభుత్వం అందించే ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద అందించే, ఏడాదికి రూ.ఆరువేలు నగదు పంట సాగు ఆర్థిక సహాయం చెందాలంటే గుర్తింపు కార్డు తప్పనిసరి రైతులు, అధికారుల వద్ద తమ వివరాలను నమోదు చేయించుకోవాలని గుర్తింపు కార్డు కలిగి వున్న రైతు, పంట సాగుకు కావాల్సిన ఎరువులు,ప్రభుత్వం అందించే సబ్సిడీ, పంట దిగుబడులను అమ్మకాలు, రుణాలు, తదితర సేవలకు గుర్తింపు కార్డు ఉంటేనే లబ్దిచేకూరుతాయని రైతులు మక్కువ చూపుతున్నారు. రైతు వేదికలో వ్యవసాయ అధికారులు రైతు గుర్తింపు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. భూమి ఉన్న పట్టాదారులు అర్హులు. ఈ నెల 15 నుండి ఫార్మర్ ఐడి కార్డు రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ కోసం వెళ్లే రైతులు సాగు చేస్తున్న రైతు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు, ఆధార్ కార్డు అనుసంధానం చేసిన ఫోన్ నంబర్ వెంట తీసుకుని రిజిస్ట్రేషన్ సెంటర్లో అధికారులను కలిసి మీ కార్డుకోసం దరఖాస్తు చేసుకోవాలి అని అన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన పంజాల రవి గౌడ్



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు పంజాల రవి గౌడ్, పాల రామ గౌడ్, పంజాల నర్సింలు గౌడ్,శుక్రవారం హైదరాబాదులో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా పంజాల రవి గౌడ్ మాట్లాడుతూ మా ప్రియతమ నాయకుడు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని, నిత్యం ప్రజా సేవలో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాల్గొంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకోవడం జరిగిందని అన్నారు.

## భూ వివాదం పై అధికారుల విచారణ



**ముధోల్:మే 23/ తెలంగాణ సేన న్యూస్ :** ముధోల్ మండలంలోని ఎడ్బిడ్ గ్రామంలో శుక్రవారం రోజు భూవివాదం పై భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ అవినాష్ కూమార్ లు విచారణ జరిపారు. కొంతమంది తన భూమిని ఆక్రమించి ఇండ్లు నిర్మించుకున్నారని బాధితుడు కొందపురం సాయాన్న ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేశారు. దీంతో భూ వివాదం పై సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆర్డీవో, ఎఎస్పీ కీ కమీషన్ ఆదేశించింది. ఇందులో బాగంగా ఆర్డీవో, ఎఎస్పీ గ్రామానికి వెళ్ళి బాధితుడుతో పాటు భూవివాదంలో సంబందం ఉన్న వారిని కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూమికి సంబంధించిన డాక్యుమెంట్లు ఇరువురు అందజేయాలని సూచించారు. వివాదంలో ఉన్న భూమికి కొలతలు నిర్వహించాలని మండల సర్వేయర్ ప్రవీణ్ ను ఆదేశించారు. దీంతో తహశీల్దార్ శ్రీలత ఆధ్వర్యంలో సర్వేయర్ తోపాటు, ఆర్ఐ లు నారాయణ రావు పటేల్, సరస్వతి, రెవెన్యూ సిబ్బంది భూమికి కొలతలు నిర్వహించె పనుల్లో నిమగ్నమయ్యారు. ఈకార్యక్రమంలో ముధోల్ సిఐ మల్లేష్, ఎస్ఐ సంజీవ్, పంచాయతీ కార్యదర్శి శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తిరంగా ర్యాలీలో మేకల సారంగపాణి

మోదీ నాయకత్వంలో భారత రక్షణ వ్యవస్థ ప్రపంచంలో నెంబర్ వన్



**సికింద్రాబాద్ మే 23 తెలంగాణ సేన న్యూస్ :** సిటిజన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో చిలకలగూడ గాంధీ విగ్రహం నుండి సీతాఫల్మండి అంబేద్కర్ విగ్రహం వరకు బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఇవి నరేష్ నేతృత్వంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత రక్షణ వ్యవస్థ ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ భారతదేశానిదేనని, పాక్ బేసరతుగా అప్పగించాల్సిన అవసరం ఉందని అన్నారు.వీరమరణం పొందిన అమరవీరులకు ఘన నివాళులర్పిస్తూ, దేశభక్తి నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ఆపరేషన్ సింధు విజయాన్ని పురస్కరించుకొని ప్రజలందరూ తిరంగా ర్యాలీలలో భాగమవుతున్నారని తెలిపారు.ర్యాలీలో హరి, ప్రభు గుప్తా, భాస్కర్ గిరి, ఆకారం రమేష్, అంబాల రాజేశ్వరరావు, సురేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపూర్‌లో జరిగిన ఎన్కౌంటర్లను సిట్టింగు జడ్జిచే విచారణ జరిపించాలి

ఆపరేషన్ కగారును నిలిపివేయాలి

శాంతి చర్చలు కొనసాగించాలి



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్ పేరుతో 01.01.2023 నుండి నేటి వరకు 486కు పైగా అమాయక ఆదివాసులు మరియు మావోయిస్టులను ఎన్కౌంటర్ రూపంలో కాల్చి వేయబడ్డారు అవి అమాయక ప్రజలపై సామూహిక అత్యాకాండ అని మనందరికీ తెలిసిందే. మన దేశం ఒక పెద్ద ప్రజాస్వామిక దేశం పెద్ద రాజ్యాంగం రాజ్యాంగం ప్రాథమిక హక్కులను ఆదేశిక సూత్రాలను రాజ్యాంగం పరమైన మరియు చట్టపరమైన విధంగా పాలన ఉండాలి అందులో ప్రధానమైనది జీవించే హక్కు ఆర్టికల్ 21 కల్పించబడినది దీనికి పూర్తి విరుద్ధంగా అప్రజా స్వామికంగా ఎన్కౌంటర్ రూపంలో చంపుతున్నారు దీనిని ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు సామాజికవేత్తలు వ్యతిరేకిస్తున్నారు.ఒకవైపు మావోయిస్టు పార్టీ తను కాల్పులను విరమిస్తూ శాంతి చర్చలకు సిద్ధమని అనేక పర్యాయాలు లేఖలు మరియు వీడియోల ద్వారా విజ్ఞప్తి చేసిన కానీ కేంద్ర ప్రభుత్వం అందరిని విజ్ఞప్తిని మేధావుల శాంతి చేర్చిన కమిటీ ప్రతిపాదనలను విస్మరిస్తూ నేటికీ కగార్ పేరుతో హత్యాకాండ కొనసాగిస్తున్నది. ఇందులో భాగంగా 21 5 2025 రోజున చత్తీస్గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లాలోని అబూజ్మడ్ ప్రాంతంలో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల. కేశవరావు తో పాటు 28 మంది ఎన్కౌంటర్ల రూపంలో హత్యగావించబడ్డారు.ఇవి ఎన్కౌంటర్ కాదు ఏకపక్షంగా పట్టుకొని కాల్చి చంపినట్లుగా అర్థమవుతున్నది. ఇటు ఎన్కౌంటర్లను సిట్టింగ్ జడ్జి చె న్యాయచారణ జరిపించాలని తెలుపుతూ హుజురాబాద్ పట్టణంలో ప్రభుత్వ హైస్కూల్ గ్రౌండ్లో అన్ని ప్రజాసంఘాలు, మరియు హక్కుల సంఘాలు, మేధావులు కలిసి కార్యక్రమం చేసినారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు.ముక్కెర రాజు, తె.జ.స.రాష్ట్ర కార్యదర్శి.వేల్పుల రత్నం, డి.టి.ఎఫ్ సీనియర్ నాయకులు,తునికి. సమ్మయ్య అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి, పసుల స్వామి తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి,సందెల వెంకన్న బీసీ రాష్ట్ర నాయకులు, అన్నాడి సత్తిరెడ్డి భారత్ బచావో నాయకులు,ములుగు రమేష్ బీఎస్పీ జిల్లా నాయకులు,వేల్పుల ప్రభాకర్ రిటైర్డ్ ఆర్టీసీ రాష్ట్ర నాయకులు, కొల్లూరి బుచ్చయ్య సగర సంగం గ్రామ అధ్యక్షుడు,గడ్డం సంజీవ్ సిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి,ఎనగందుల కిష్టయ్య రైతాంగ సమితి జిల్లా నాయకులు,గజ వెల్లి మురళి ఏబిఎంఎస్ నాయకులు, పెట్టెం కుమారస్వామి టీపీఎఫ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు,కొత్తూరి ఇంద్రసేన ఆదివాసి సంఘీభావ వేదిక కో కన్వీనర్ వరంగల్ హనుమకొండ, కొత్తూరు రమేష్ సేవ్ ఇండియన్ కాన్స్టిట్యూషన్ ఫౌండర్గొల్లూరి ప్రవీణ్ కుమార్ టిపిఎఫ్ వరంగల్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి,ఎండి మహమ్మద్ బాబర్ హుజురాబాద్ టౌన్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు.

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ /మే 23/తెలంగాణ సేన న్యూస్ :** పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని కలెక్టర్, శాసన సభ్యులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదో తరగతి విద్యార్థులు కృషితో మంచి ఫలితాలు సాధించారని, వారి విజయంలో భాగస్వాములైన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గర్వంగా ఉందని, భవిష్యత్తులో మరింత స్థాయిలో రాణించి, జిల్లాకు గౌరవం తీసుకురావాలని కలెక్టర్ పేర్కొన్నారు.కలెక్టర్, ఎమ్మెల్యేలు విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి జీవిత లక్ష్యాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, పదవ తరగతిలో గొప్ప ఫలితాలు సాధించడం అభినందనీయమని, క్రమశిక్షణతో విద్యను కొనసాగించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు దేశవ్యాప్తంగా ప్రతిభ చూపుతున్నారు అన్నారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ప్రజాప్రతినిధులు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా విద్యాధికారి పి. రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు



**తెలంగాణ సేన న్యూస్ :** గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మండలం ఘనపూర్ – దమ్మకపల్లి లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కుల పెద్దలు మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని, పెద్దమ్మతల్లి వార్షికోత్సవ వేడుకలు గత రెండురోజులుగా నిర్వహించడం జరుగుతుందని, గురువారం అమ్మవారి కళ్యాణం నిర్వహించి, భక్తులకు అన్నప్రసాదం అందజేయడం జరిగిందని ఈరోజు అమ్మవారికి వడిబియ్యం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని, శనివారం అమ్మవారికి మహా బోనాలు సమర్పించడం జరుగుతుందని, అమ్మ దయతో సకాలంలో వర్షాలు పడి సమృద్ధిగా పంటలు పండి పండిన పంటలకు గిట్టుబాటు ధర రావాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని అన్నారు, శనివారం విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేయడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల ప్రజలు, మరియు చుట్టుపక్క గ్రామాల ప్రజలు అందరూ హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సొసైటీ అధ్యక్షుడు మన్నే ప్రభాకర్, ఉపాధ్యక్షుడు నర్సింలు, కార్యదర్శి తాడేపు నర్సింలు, పసుల సత్యనారాయణ, పసుల కిష్టయ్య, పెద్దోళ్ల సురేష్, ఉప్పరి నర్సింలు, బర్ల అంజయనేయులు, చిల్ల పోచయ్య, దొడ్ల నాగేష్, సోళ్లగారి స్వామి, సోళ్లగారి కిష్టయ్య, మన్నే సత్తయ్య, చిల్ల ముత్యాలు, బర్ల స్వామి, పెద్దోళ్ల స్వామి, బర్ల చిన్న నర్సింలు, మన్నే నాగేష్ , బర్ల భిక్షపతి, మగ్రి దుర్గమయ్యా, బసనబోయిన యాదగిరి, మల్లెబోయిన వెంకటయ్య, చిల్ల వెంకటయ్య, చెవిటి సురేష్, బర్ల శంకర్, చిల్ల కుమార్ , ముదిరాజ్ సంఘ సభ్యులు, యువకులు, చిన్నారులు ,మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలను అరికట్టాలి



**నర్సంపేట తెలంగాణ సేన :** తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గము ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ గారికి కల్తీ విత్తనాలను అరికట్టాలని, బ్లాక్ మార్కెట్లో విత్తనాల అమ్ముతున్న వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్ల పైడి ఈ క్రింది విధంగా మాట్లాడటం జరిగినది.ఈ సంవత్సరం వ్యవసాయ సీజన్ ప్రారంభం కాబోతున్నది రైతులు తమ పంట భూములను సదును చేసి విత్తనాలను విత్తుటకు సిద్ధంగా ఉన్నారు. కానీ ఈ వ్యవసాయ సీజన్ ప్రారంభంలోనే ప్రతి సంవత్సరం విత్తన వ్యాపారులు కల్తీ చేసి రైతులను నిలువునా ముంచుతున్నారు. దానికి తోడు ఏ విత్తనములు అయితే మంచి దిగుబడిని ఇస్తుందో ఆ విత్తనాల ప్యాకెట్లను బ్లాక్ మార్కెట్ కు తరలించి, కృత్రిమ కొరతను సృష్టించి, బ్లాక్లో విత్తనాలను అమ్ముతూ రైతులను నిలువు దోపిడీ చేయడం జరుగుతున్నది. ప్రధానంగా వరంగల్ జిల్లాలో వరంగల్ పట్టణం మరియు నర్సంపేట కేంద్రంగా చేసుకొని ఈ దళారీ వ్యాపారులు తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. దీనికి వ్యవసాయ అధికారులు కూడా సరైన పర్యవేక్షణ కొనసాగించడం లేదు. కావున తమరు వెంటనే స్పందించి కల్తీ విత్తనాలు అరికట్టాలని, బ్లాక్లో అమ్మే విత్తన వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గం ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బోర్ర ఆనంద్, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు , భైరబోయిన ఐలయ్య, శివరాత్రి కుమారస్వామి, గంట శంకరన్న, తల్లి సమ్మన్న తదితరులు పాల్గొన్నారు. విప్లవాభివందనాలతో కామ్రేడ్ ఈర్ల పైడి తెలంగాణ రైతు కూలి సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి.

## తెలంగాణను ప్రపంచంలోనే ఒక గొప్ప ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతా

హైదరాబాద్ ను అద్భుతమైన నగరంగా అభివృద్ధి చేసే వరకు నిద్రపోను

జహీరాబాద్ బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి





**తెలంగాణ సేన న్యూస్ :** సామాజిక న్యాయం, సమాన అవకాశాలతో తెలంగాణను ప్రపంచంలోనే ఒక గొప్ప ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దే వరకు విశ్రమించేది లేదని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను ఒక అద్భుతమైన నగరంగా అభివృద్ధి చేసి ప్రజలకు అంకితం చేసే వరకు నిద్రపోనని, అందుకు అండగా నిలబడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో మంత్రులు దామోదర రాజనర్సింహ , కొండా సురేఖ , స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. జహీరాబాద్ నిమ్జ్ కోసం భూ సేకరణలో భాగంగా భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి ఆదేశాలిచ్చారు. గత పదేళ్ల కాలంలో జహీరాబాద్ నిమ్జ్ పూర్తిగా కుంటుపడిందని చెబుతూ, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిమ్జ్ భూ నిర్వాసితులకు నష్టపరిహారం పెంచి భూ సేకరణను వేగవంతం చేశామన్నారు. హ్యూందయ్ సంస్థ త్వరలోనే ఇక్కడ కార్యకలాపాలను ప్రారంభించనుందన్న శుభవార్తను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలిపారు. రైతులంతా కలిసి సహకార వ్యవస్థను ఏర్పాటు చేసుకుని నడిపిస్తామంటే చెక్కర కర్మాగారం ఏర్పాటుకు నిమ్జ్‌లో వంద ఎకరాలు కేటాయించి అందుకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామన్నారు. జహీరాబాద్, నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని, ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు. ఆ తర్వాత అభివృద్ధి విషయంలో అందరినీ కలుపుకుని పనిచేస్తామని, అభివృద్ధి, రాష్ట్రానికి రావలసిన నిధుల విషయంలో ఎన్నిసార్లయినా ప్రధానమంత్రి మోదీ ని కలుస్తానని పునరుద్ఘాటించారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ, మెదక్ లోక్‌సభ స్థానం నుంచి ప్రాతినిథ్యం వహిస్తూ చేసిన అనేకానేక అభివృద్ధి కార్యక్రమాలు, ఈ జిల్లాతో ఉన్న విడదీయలేని అనుబంధాన్ని వివరించారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితో ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తోందని చెప్పారు. ప్రభుత్వం రైతు, మహిళా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని.. రుణ విముక్తులను చేయడానికి రైతులకు రుణమాఫీ, పెట్టుబడి సహాయం కింద రైతు భరోసాను 10 నుంచి 12 వేలకు పెంపు, మద్దతు ధరతో పాటు ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లింపు, భూమిలేని వ్యవసాయ నిరుపేదలకు 12 వేల చొప్పున సహాయం అందిస్తున్న విషయాలను ముఖ్యమంత్రి గారు వివరించారు. మహిళల కోసం ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్ అందించడంతో పాటు రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ఇప్పటివరకు తీసుకున్న చర్యలను వివరంగా తెలియజేశారు. వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీ లక్ష్యాన్ని చేరుకోవడానికి నిర్ధేశించుకున్న కార్యక్రమాలను విశదీకరించారు. జహీరాబాద్ పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన సభలో పాల్గొనడానికి ముందు ముఖ్యమంత్రి స్వయం సహాయక సంఘాలకు కేటాయించిన పెట్రోల్ పంపును ప్రారంభించారు. అక్కడే మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి వారి ఉత్పత్తులను పరిశీలించారు.సభా వేదికగా సంగారెడ్డి జిల్లా మహిళా సమాఖ్యకు బ్యాంకు లింకేజీ కింద రూ. 126.54 కోట్లు, మెప్మా కింద 17.51 కోట్లకు సంబంధించి చెక్కును అందజేశారు. జిల్లాలో రూ. 494.67 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు లోక్‌సభ సభ్యులు సురేష్ షెట్కర్ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి మహమ్మద్ అలీ షబ్బీర్ ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# స్కై ఫౌండేషన్ ఫౌండర్ - ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్ తో ముఖాముఖి














**స్కై ఫౌండేషన్ ఎప్పుడు ప్రారంభం చేశారు ?**

2012 వ సంవత్సరంలో..

**స్కై అనే పేరే ఎందుకు పెట్టాలి అనిపించింది..?**

భూమిపైనా మనిషి ఉన్నప్పుడు చెట్లు, చేమలు, కొండలు కనిపిస్తాయి వాటితోపాటు ఆకాశం కనిపిస్తుంది, సముద్రం మధ్యలో ఉన్నప్పుడు చుట్టూ నీళ్లు ఉంటాయి వాటితోపాటు ఆకాశం కనిపిస్తుంది, అలానే ఎడారిలో ఉన్నప్పుడు చుట్టూ ఉసుకరేణువులే కనిపిస్తాయి కానీ వాటితోపాటు ఆకాశం కనిపిస్తుంది.. ఎక్కడైనా కనిపించేది ఆకాశం ఒక్కటే.. అలానే మనిషి కష్టంలో, బాధలో ఉన్నప్పుడు దేవుడా నీవే దిక్కు అని ఆకాశం వైపు చూస్తారు... ఆకాశం అనేది అందరికి అవసరం, అందరికి కావాలి... ఆ ఆలోచనతోనే స్కై ఫౌండేషన్ అని పేరు పెట్టడం జరిగింది.

**ఫౌండేషన్ ప్రారంభించడానికి ప్రేరణ ఏమిటి ?**

ఒక మిత్రుడు చేసిన మోసానికి ఒకానొక్క సమయంలో నాకు తినడానికి ఆహారం దొరకలేదు, ఉండడానికి షెల్టర్ కూడా కష్టం అయింది. దరి చేర్చుకొని ఓదార్చడానికి, దైర్యం చెప్పడానికి కూడ ఎవ్వరు లేరు. చిమ్మచీకట్లో ఆగిపోయిన జీవితం... నాకే ఇలా అయింది అంటే, మరి రోడ్ల పక్కన జీవనం సాగిస్తున వాళ్ళ జీవితాలు ఇంకెంత దుర్లభంగా ఉన్నాయో అనే ఆలోచన మొదలైంది. జీవితంలో స్థిరపడాలి.. తర్వాత నా వంతుగా సమాజ సేవ చేయాలి అనే ఆలోచనతో మొదలైంది ఈ స్కై ఫౌండేషన్ సేవ కార్యక్రమాలు.

సేవ కార్యక్రమాలు కొనసాగించడానికి వనరులు ఎలా సమకూరుస్తున్నారు ?

నేను చేసేది కన్సల్టేన్సీ సర్వీస్. కన్సల్టేన్సీ ద్వారా వచ్చే ప్రతి ఆదాయాన్ని సేవ కార్యక్రమాలకు వినియోగిస్తుంటాను.

**చేస్తున్న సేవ కార్యక్రమాలు ఏమిటి ?**

ఎన్నో విభిన్న కార్యక్రమాలు, ప్రతి ఆదివారం ఎదో ఒక సేవ కార్యక్రమం ఉంటుంది, ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారులకు పుస్తకాలు, ఆట వస్తువులు, నిరాశ్రయులకు ఔషదాలు, బట్టలు, ఆహారం అందివ్వడం, ప్రతి పండుగను నిరాశ్రయుల మధ్యలో జరుపుకోవడం, పోలీస్ పెట్రోలింగ్ వాహనాలకు మెడికల్ కిట్స్ అందించడం, ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు అనుకోని ప్రమాదాలు జరిగితే ప్రథమచికిత్స కోసం మెడికల్ కిట్స్ ఇవ్వడం, ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు సామూహిక పుట్టిన రోజు వేడుకలు, నిరాశ్రయులు, సంచారజాతుల కుటుంబాల చిన్నారులకు సామూహిక పుట్టిన రోజు వేడుకలు నిర్వహించడం, అక్షరాబ్యాసం చేయించడం, హరితహారం చేయడం, అవహగానా కార్యక్రమాలు నిర్వహించడం, నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణి, స్కూల్ విద్యార్థులకు పరిక్షప్యాడ్స్ ఇతర స్టేషనరీ అందివ్వడం. నిరాశ్రయుల మధ్యలో స్వాతంత్ర మరియు గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించడం, నిరాశ్రయులకు ప్రధమ చికిత్సను అందించడం, ఎండాకాలంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున సిబ్బందికి, ఆర్ టి సి కండక్టర్లు, డ్రైవర్లకు బట్టర్ మిల్క్, అంబలి పంపిణి చేయడం, ఇలా ఎన్నో విభిన్న రకాల సేవ కార్యక్రమాలు కొనసాగిస్తున్నాను. ప్రభుత్వాలకు ఎన్నో రకాల సూచనలు అందిస్తూ వస్తున్నాము.

**కరోనా సమయంలో ఎలాంటి కార్యక్రమాలు చేసారు ?**

మొదటి లాక్ డౌన్ మరియు రెండవ లాక్ డౌన్లో ప్రతి రోజు నిరాశ్రయులకు, సంచారజాతుల వారికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాము, రోడ్ల పక్కన ఉండే ముగా జీవాలకు ఆహారం అందించడం, నిరుపేదవారికి నిత్యావసర సరుకులు అందించాము, సినిమా రంగంలోని కళాకారులకు నిత్యావసరసరుకులు పంపిణి చేసాము.

**కరోనా సమయంలో సాధించిన విజయం ఏమిటి ?**

కరోనా వ్యాక్సిన్ వచ్చింది అనే వార్త వచ్చినప్పటి నుంచి మా ఆలోచన రోడ్ల పక్కన ఉండే నిరాశ్రయులు, సంచారజాతుల వారి పరిస్థితి ఏమిటి అనేది... వ్యాక్సిన్ వచ్చినప్పటి నుంచే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అనేక రకాల విజ్ఞప్తుల ద్వారా ప్రయత్నాలు చేసాము వీరికి వ్యాక్సిన్ వేయించాలి అని. ఎందుకంటే వ్యాక్సిన్ వేయించాలి అంటే ఆధార్ కార్డు కావాలి, ఓటీపీ కోసం మొబైల్ కావాలి.. ఈ రెండు లేని నిరాశ్రయులు, సంచారజాతులు ఎందరో ఉన్నారు. వారికోసం మేము ఎంత శ్రమ పడ్డామో, ఆ శ్రమకు ఫలితం దక్కింది. దేశంలోనే మొట్ట మొదటిసారి ఆధార్ కార్డు, మొబైల్ లేకుండా వ్యాక్సిన్ వేయించిన సంస్థగా స్కై ఫౌండేషన్ చరిత్రపుటల్లో నిలిచింది.

**నిరంతరం సేవ కార్యక్రమాలు కొనసాగించడం కష్టంగా అనిపించడం లేదా ?**

కష్టంగా అనిపిస్తే చిన్న పని కూడా కష్టంగానే అనిపిస్తుంది, బాధ్యత అనిపిస్తే ఎంతకష్టమైన నెరవేర్చాలి అనిపిస్తుంది. అలానే సేవ కార్యక్రమాలు బాధ్యతగా తీసుకున్నాము. ఎంత కష్టం వచ్చినా, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా నిరంతర సేవాకార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉన్నాము. సేవ కార్యక్రమం చేయడం అనేది ఒక వ్యసనంగా మారిపోయింది.

**ప్రభుత్వానికి మీరు ఇచ్చే సూచనలు ఏమిటి ?**

దేశంలో ప్రతి పట్టణంలో ఆనాధలు, నిరాశ్రయులు రోజు రోజుకు పెరిగిపోతున్నారు, కారణాలు అనేకం, ఏది ఏమైనా బ్రతుకు మాత్రం దుర్భరంగా బ్రతుకుతున్నారు. ప్రతి జిల్లాలో షెల్టర్ హెూమ్ ఏర్పాటు చేసి వీళ్లకు పునరావాసం కలిపించి స్వయం ఉపాధి పధకాలలో శిక్షణ ఇస్తే సరికొత్త జీవితాన్ని అందించే అవకాశం ఉంటుంది. చేసే ఆలోచనలు, పనులను ప్రభుత్వం త్రికరణ శుద్ధితో చేస్తే సాధ్యం అవుతుంది. నిరాశ్రయులు లేని దేశంగా మారుతుంది. ఆకలి చావులు లేని నవభారతంగా మారుతుంది.



## జీఐఎస్‌కు ససేమిరా సర్వేకు అడుగడుగునా వ్యతిరేకత



**అనుమానాలను నివృత్తి చేయడంలో బల్దియా విఫలం**

**మూడు నెలలు గడిచినా.. 15వేల ఆస్తులు మాత్రమే గుర్తింపు**

**రాబోయే 15 నెలల్లో 20 లక్షల ఆస్తుల గుర్తింపు అసాధ్యమే..**

**అభిప్రాయపడుతున్న నిపుణులు**

**అందరి ఆమోదం తర్వాతే సర్వే చేయాలని డిమాండ్**

బీ గ్రేటర్‌లో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం(జీఐఎస్) సర్వేకు ప్రజల నుంచి అడుగడుగునా వ్యతిరేకత ఎదురువుతున్నది. 'ఇంటికి సంబంధించిన వివరాలు బల్దియా వద్ద ఉన్నాయి. ప్రాపర్టీ ట్యాక్స్ కడుతున్నాం'.. మళ్లీ సమాచారం కావాలం'టూ.. రావడంపై ప్రజలు అధికారులపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఎందుకు సర్వే చేస్తున్నారో అధికారులు స్పష్టత ఇవ్వకపోవడం, అనుమానాలను నివృత్తి చేయకపోవడంతో ప్రజలు సహకరించడం లేదు. సర్వేకు అడ్డంకులు వస్తుండటంతో నిర్ణీత గడువులోగా లక్ష్యం దాటడం కష్టమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. స్థానికంగా సమావేశాలు ఏర్పాటు చేసి, అందరి ఆయోదం తర్వాతే సర్వే ప్రక్రియ చేపట్టాలని నిపుణులు చెబుతున్న మాట. జీహెచ్‌ఎంసీ పరిధిలో జీఐఎస్ సర్వే ప్రక్రియ ఈ ఏడాది జూలై 30న ప్రారంభించారు. ఈ జీఐఎస్ సర్వేకు జీహెచ్‌ఎంసీ దాదాపు రూ. 21 కోట్లు ఖర్చు చేస్తున్నది. గ్రేటర్ పరిధిలో ప్రతి ఆస్తిని, నిర్మాణాన్ని, ఖాళీ ప్లాట్లను, నివాసాలను, వ్యాపార భవనాలను గుర్తించి.. మ్యాపింగ్ చేసేందుకు గరిష్ఠంగా 18 నెలల గడువు తీసుకుని 20 లక్షల ఆస్తులను గుర్తించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే గడిచిన మూడు నెలల్లో 15వేల ఆస్తులను మాత్రమే లెక్కించినట్టు అధికారులు చెబుతున్నారు. మూడు నెలల్లో కనీసం 15వేల ఆస్తుల గుర్తింపునకే పరిమితమైతే వచ్చే 15 నెలల్లో 20 లక్షల ఆస్తుల గుర్తింపు సాధ్యమేనా అన్న ప్రశ్న తలెత్తుతున్నది. ఈ సర్వేపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, బాధ్యతాయుతంగా వ్యవహరించకపోవడంతో ఈ ప్రక్రియ కేవలం ప్రకటనలకే పరిమితమైందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్ని ప్రాంతాల్లో సర్వే చేశారు..? ఎన్ని ఆస్తులను గుర్తించారు? డ్రోన్ సర్వేలు ఎక్కడెక్కడ చేశారు? ఇంటింటి సర్వేలు ఏ ప్రాంతాల్లో పూర్తి చేశారు..? అనేది గోప్యంగా ఉంచడం మరిన్ని అనుమానాలకు తావిస్తున్నది.

### ఇంటింటికీ డిజిటల్ డోర్ నంబర్లు

ఇంటింటికీ ప్రత్యేకంగా డిజిటల్ డోర్ నంబర్లు ఇస్తామని, దానిపై క్యూఆర్ కోడ్ వల్ల ఆ ఇంటికి లేదా వీధిలో ఎలాంటి సేవలు అందుతాయనే విషయాలు క్షణాల్లో తెలిసిపోతాయని చెప్పారు. డోర్ టు డోర్ సర్వేలో అవసరమైన సపోర్ట్ డాక్యుమెంట్లతో పాటు ప్రాపర్టీస్, యుటిలిటీస్ , ఇన్ఫ్రాస్ట్రక్చర్స్‌కు సంబంధించిన సమాచారాన్ని మాత్రమే సేకరిస్తారని స్పష్టం చేశారు. కాగా, అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలో ప్రజల నుంచి సేకరిస్తున్న వివరాలతో చాలా మంది ఆందోళన చెందుతున్నారు. సర్వేకు వచ్చిన అధికారులు, సిబ్బంది జీహెచ్‌ఎంసీకి సంబంధించిన వారేనా? లేదంటే ప్రైవేట్ వ్యక్తులా? అన్న కోణంలో కొందరు? సమగ్ర వివరాలు ఇస్తే ..ఆస్తిపన్ను భారం మరింత పడుతుందని మరికొందరు? జీహెచ్‌ఎంసీ వద్ద వివరాలు ఉన్నప్పటికీ మళ్లీ ఎందుకు అడుగుతున్నారని మరికొందరు సర్వేకు దూరంగా ఉంటున్నారు.

### ఫిజికల్ సర్వేకు ప్రజలు దూరం

అర్బన్ ప్లానింగ్, రిసోర్స్ మేనేజ్‌మెంట్ మెరుగుపరిచేందుకు జీహెచ్‌ఎంసీ పరిధిలోని అన్ని ఆస్తులు, యుటిలిటీస్ మ్యాప్ చేయడానికి ఇంటిగ్రేటెడ్ జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం సర్వేను నిర్వహిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. జీఐఎస్‌తో బల్దియా మొత్తాన్ని డ్రోన్ ద్వారా సర్వే చేసి రికార్డు చేస్తున్నామని, దీంతో ప్రభుత్వ భూములు, చిన్న, పెద్ద రోడ్లు, చెరువులు, సరస్సులు ఇలా సిటీ మొత్తం మ్యాపింగ్ జరుగుతుందన్నారు. డ్రోన్ సర్వే పూర్తయ్యాక ప్రతి అంశం మ్యాపింగ్ ఉంటుందని, తద్వారా వీధుల్లో విద్యుత్ దీపాల దగ్గరి నుంచి చెత్త సేకరణ వరకు ప్రతి అంశం జీహెచ్‌ఎంసీకి సమగ్ర వివరాలు అందుతాయని అధికారులు పేర్కొంటున్నారు. ఆస్తిపన్ను మదింపులోనూ చాలా సులభతరం అవుతుందని పేర్కొంటున్నారు.

## సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్‌పై

# ఇజ్రాయెల్ వైమానిక దాడులు



అన్నంతపని చేసింది. ఇరాన్‌పై ప్రతికారేచ్చతో రగిలిపోతున్న టెల్‌అవీవ్.. టెహ్రాన్‌పై బాంబులతో విరుచుకుపడింది. ఇరాన్‌కు చెందిన సైనిక స్థావరాలే లక్ష్యంగా శనివారం తెల్లవారుజామున నుంచి ఇజ్రాయెల్ దళాలు దాడులు చేస్తున్నాయి. టెహ్రాన్‌తోపాటు సమీప స్థావరాలపై పలు పేలుళ్లు జరిగినట్లు అక్కడి మీడియా వార్తలు వెల్లడించింది. ఈనెల 1న ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. దాదాపు 200 మిసైల్స్‌ను టెల్‌అవీవ్‌పై ప్రయోగించింది. ఈ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని ఇజ్రాయెల్ అప్పట్లోనే ప్రతిజ్ఞ చేసింది. తాజాగా ఇరాన్‌పై ఐడీఎఫ్ ఎదురుదాడులతో విరుచుకుపడుతున్నది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ తరచూ దాడులకు దిగుతున్నది, ప్రతీకరంగా ఎదురు దాడులు ప్రారంభించామని ఐడీఎఫ్ అధికార ప్రతినిధి డేనియల్ హగారీ తెలిపారు. ప్రస్తుతం ఇరాన్‌లోని సైనిక లక్ష్యాలపై ఇజ్రాయెల్ రక్షణ దళాలు ఖచ్చితమైన దాడులు నిర్వహిస్తున్నాయని వెల్లడించారు. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఇరాన్ చేసిన దాడులకు ప్రతిస్పందనగా ఐడీఎఫ్ దాని సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేస్తున్నదని పేర్కొన్నారు. ప్రపంచంలోని అన్ని సార్వభౌమ దేశాల మాదిరిగానే ఇజ్రాయెల్‌కు ప్రతిస్పందించే హక్కు, బాధ్యత తమకు ఉందన్నారు. మా దేశాన్ని, ప్రజలను రక్షించుకునేందుకు ఏదైనా చేస్తామని స్పష్టం చేశారు. కాగా, ఇరాన్‌పై ప్రతీకారంగా ఇజ్రాయెల్ చేస్తున్న వైమానిక దాడుల్లో అమెరికా ప్రమేయం లేదని అమెరికాకు చెందిన ఓ అధికారి వెల్లడించారు. అయితే ఈ దాడులకు సంబంధించి అమెరికాకు ముందే సమాచారం ఉన్నట్లు సమాచారం. ఇక వైమానిక దాడుల నేపథ్యంలో ఇరాక్ తన విమానాశ్రయాల్లో రాకపోకలను నిలిపివేసింది.



# రోజూ ఉదయాన్నే ఒక కప్పు బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను తాగితే



బూడిద గుమ్మడికాయల గురించి అందరికీ తెలిసిందే. చాలా మంది ఇవి కేవలం దిష్టి తీసేందుకే పనికొస్తాయని అనుకుంటారు. వాస్తవానికి బూడిద గుమ్మడికాయలను మనం తినవచ్చు. కొందరు వీటితో పలు రకాల వంటకాలను కూడా చేస్తుంటారు. బూడిద గుమ్మడికాయలను తినడం వల్ల ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. వీటి జ్యూస్‌ను కూడా తీసి తాగవచ్చు. చైనా, ఇండియాలలో ఈ కాయలను ఎక్కువగా పండిస్తారు. ఈ క్రమంలోనే రోజూ బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను తాగడం వల్ల అనేక అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. అనేక వ్యాధులను తగ్గించడంలో ఈ జ్యూస్ అద్భుతంగా పనిచేస్తుంది. బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల అనేక పోషకాలను పొందవచ్చు.

### పోషకాలకు నెలవు..

బూడిద గుమ్మడికాయల్లో క్యాల్షియం, మెగ్నిషియం, పొటాషియం, జింక్, విటమిన్ సి, బి కాంప్లెక్స్ విటమిన్లు ఉంటాయి. అలాగే అల్సర్లను నయం చేసే అల్సర్ ఇన్‌హిబిషన్ లక్షణాలు కూడా ఈ కాయల్లో ఉంటాయి. అదేవిధంగా యాంటీ యాంజియోజెనిక్, రెనాల్ ప్రొటెక్షన్, యాంటీ డయేరియల్, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, అనాల్జెసిక్ గుణాలు, యాంటీ డయాబెటిక్, యాంటీ డిప్రెసెంట్ లక్షణాలు కూడా బూడిద గుమ్మడికాయల్లో ఉంటాయి. అందువల్ల మనల్ని రోగాల బారి నుంచి రక్షించడంలో ఈ కాయలు అద్భుతంగా పనిచేస్తాయని వైద్యులు చెబుతున్నారు.

### పైల్స్ నుంచి ఉపశమనం..

బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను రోజూ ఉదయం ఒక కప్పు మోతాదులో తాగడం వల్ల మెదడు పనితీరు మెరుగు పడుతుంది. మెదడు యాక్టివ్‌గా మారుతుంది. రోజంతా ఉత్సాహంగా ఉంటారు. శరీరంలోని శక్తి స్థాయిలు పెరుగుతాయి. రోజంతా చురుగ్గా పనిచేస్తారు. బూడిద గుమ్మడికాయకు చలువ చేసే గుణం ఉంటుంది. కనుక దీని జ్యూస్‌ను తాగితే శరీరంలోని వేడి తగ్గిపోతుంది. దీంతో శరీరం చల్లగా మారుతుంది. పైల్స్ సమస్య ఉన్నవారికి ఈ జ్యూస్ ఎంతగానో పనిచేస్తుంది. పైల్స్ దెబ్బకు తగ్గుముఖం పడతాయి. ఈ జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల మలబద్దకం నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. గ్యాస్, కడుపులో మంట, నొప్పి తగ్గుతాయి.

### ఎలాగైనా తాగవచ్చు..

బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను తాగడం వల్ల శరీరానికి చలువ చేస్తుంది కనుక కఫం ఎక్కువగా తయారయ్యేవారు, దగ్గు, జలుబు సమస్యలు ఉన్నవారు ఈ జ్యూస్‌ను తాగకపోవడమే మంచిది. బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను రకరకాలుగా తయారు చేసుకుని తాగవచ్చు. ఇందులో నిమ్మరసం, ఉప్పు, పుదీనా రసం, కొత్తిమీర రసం కలిపి తాగవచ్చు. లేదా ఈ జ్యూస్‌క్షల పుచ్చకాయ రసం, నీటు ,, పెరుగు, తేనె కలిపి జ్యూస్‌లా చేసి తాగవచ్చు. బూడిద గుమ్మడికాయ జ్యూస్‌లో పెరుగు, నిమ్మరసం, ఉప్పు, మిరియాల పొడి, జీలకర్ర పొడి కలిపి తీసుకోవచ్చు. లేదా ఈ జ్యూస్‌లో నిమ్మరసం, మిరియాల పొడి, ఉప్పు కలిపి తాగవచ్చు. ఇలా పలు రకాలుగా బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను తీసుకోవచ్చు. దీంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.

# హైబీపీ తగ్గాలంటే ఈ డైట్‌ను పాటించండి రిజల్ట్ మీరే చూస్తారు

ఆరోగ్యంగా ఉండాలంటే డైట్‌ను కచ్చితంగా పాటించాలి. మనం పాటించే డైట్ వల్లే మనం ఆరోగ్యంగా ఉంటాం. ఎలాంటి వ్యాధులు రాకుండా ఉంటాయి. అయితే హైబీపీని తగ్గించుకునేందుకు కూడా డైట్‌ను పాటించాల్సి ఉంటుంది. హైబీపీ అనేది ప్రస్తుతం చిన్న వయస్సులో ఉన్నవారికి కూడా వస్తోంది. అలాంటి వారు డాష్ డైట్‌ను పాటిస్తే ఫలితం ఉంటుంది. దీన్నే డైటరీ అప్రోచెస్ టు స్టాప్ హైపర్ టెన్షన్ (%ణాూాఎ%) అని కూడా అంటారు. ఈ డైట్ ప్రస్తుతం బాగా ట్రెండ్ అవుతోంది. హైబీపీ తగ్గాలంటే ఈ డైట్‌ను పాటించాలని పోషకాహార నిపుణులు సైతం చెబుతున్నారు. ఇక ఈ డైట్‌ను ఏమిటో, ఇందులో భాగంగా ఎలాంటి ఆహారాలను తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.

### ప్రాసెస్డ్ ఫుడ్స్ తినకూడదు..

డాష్ డైట్ అనేది ప్రాసెస్ చేయబడిన ఆహారాలకు దూరంగా ఉండాలనే నియమాన్ని సూచిస్తుంది. ఈ డైట్‌ను పాటించే వారు అలాంటి ఆహారాలను అసలు తీసుకోకూడదు. అందుకు బదులుగా పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలు, ప్రోటీన్లు ఉండే ఆహారాలు, ఆరోగ్యకరమైన కొవ్వులను తినాలని ఈ డైట్ సూచిస్తుంది. ఇందులో భాగంగా చక్కెర తీసుకోవడాన్ని తగ్గించాలి. అనారోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను, సోడియం ఎక్కువగా ఉండే ఆహారాలను కూడా తీసుకోవడం మానేయాలి. అప్పుడు డాష్ డైట్ పాటించినట్లు అవుతుంది.

### తృణ ధాన్యాలను ఎక్కువగా తినాలి..

ఈ డైట్‌లో భాగంగా విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే ఆహారాలను తినాల్సి ఉంటుంది. ఇవి బీపీని తగ్గిస్తాయి. అన్ని విధాలుగా మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. తృణ ధాన్యాలను తినడం కూడా డాష్ డైట్‌లో ఒక భాగం. తృణ ధాన్యాలను రోజువారి ఆహారంలో కచ్చితంగా తీసుకోవాలి.




ముఖ్యంగా బ్రౌన్ రైస్, క్వినోవా, గోధుమలతో చేసిన బ్రెడ్‌ను తినాల్సి ఉంటుంది. ఈ ఆహారాల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. దీంతో రక్తంలోని చక్కెర స్థాయిలు తగ్గుతాయి.

### అనారోగ్యకరమైన కొవ్వులను తీసుకోవద్దు..

డాష్ డైట్‌లో భాగంగా లీన్ ప్రోటీన్లను ఎక్కువగా తీసుకోవాల్సి ఉంటుంది. అంటే చికెన్, చేపలు, బీన్స్, నట్స్ అన్నమాట. అదేవిధంగా మటన్ తినడం తగ్గించాలి. అలాగే కొవ్వు ఎక్కువగా ఉండే పాలు, పెరుగు తీసుకోరాదు. దీంతోపాటు గుండె ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి. గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరిచే ఆహారాలను తినాలి. ఇక డాష్ డైట్ ప్రధాన ఉద్దేశం ఏమిటంటే.. సోడియంను దాదాపుగా చాలా వరకు తగ్గించాలి. సోడియం తీసుకోవడాన్ని పూర్తిగా తగ్గిస్తే బీపీ తగ్గుతుంది. దీంతో హైబీపీ నియంత్రణలో ఉంటుంది. ఇలా డాష్ డైట్‌ను పాటించడం వల్ల హైబీపీని ఎవరైనా సరే సులభంగా కంట్రోల్ చేయవచ్చు. ఇక హైబీపీ కంట్రోల్ అవ్వాలంటే బరువును నియంత్రణలో ఉంచుకోవాల్సి ఉంటుంది. గుండె ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి. బీపీ, షుగర్ రెండూ ఉన్నవారు షుగర్‌ను కూడా కంట్రోల్ చేయాలి. దీంతో అన్ని అవయవాలు ఆరోగ్యంగా ఉంటాయి. ముఖ్యంగా హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

# సైకిలే ఆమె ప్రపంచం







సైకిల్ తొక్కడం పిల్లలకు సరదా. యువతకు సాహసం. పెద్దలకు ఆరోగ్యం. అమెరికా అమ్మాయి లేల్ విల్‌కాక్స్‌కి సైకిలే ప్రపంచం.స్నేహం, సాహసం, ప్రేమ, ప్రయాణం, జీవితం.. తనకన్నీ సైకిలే అంటుందామె. అబ్బాయి ప్రేమలో పడి సైక్లింగ్ అలవాటు చేసుకున్న ఆ అమ్మాయి.. బ్రేకప్ అయినా సైకిల్ రైడ్‌ని బ్రేక్ లేకుండా సాగించింది. అదే సైకిల్‌పై ప్రపంచాన్ని చుట్టొచ్చి గిన్నిస్ రికార్డులకెక్కింది! ఆ సాహస ప్రేమగాథే ఈ సైకిల్ రైడ్! లేల్ విల్‌కాక్స్ అమెరికాలోని అలస్కాలో పుట్టి పెరిగింది. నేచురల్ సైన్స్, ఫ్రెంచ్ సాహిత్యంలో బ్యాచ్‌లర్ డిగ్రీ చదివింది. పదిహేనేండ్ల కిందట నికొలస్ కమన్ అనే అబ్బాయి ఆమెకు పరిచయమయ్యాడు. అతని ప్రేమలో పడింది. అతనితోపాటే సైకిల్ ప్రేమలోనూ పడింది. ప్రేమ, సైకిల్ రైడ్ రెండే ప్రపంచం అన్నట్టుగా సాగిపోయారిద్దరూ. ప్రేమికుడితో కలిసి సైకిల్ రైడ్ మొదలుపెట్టింది. ప్రేమలో అలా సాగిపోతున్న ఆ జంట లక్ష్యం.. లక్ష మైళ్ల దూరం కలిసి ప్రయాణించడం. అందుకోసం 30కి పైగా దేశాలు పర్యటించాలని అనుకున్నారు. అమెరికాలోని కొన్ని నగరాల్లో సైకిళ్లపై విహరించారు. ఈ ప్రయాణంలో పాఠశాల పిల్లల కోసం సైకిళ్లను సేకరించడం, విద్యార్థులకు సైకిల్ మరమ్మతులు నేర్పించడం లాంటివి చేసేవారు. ఈ క్రమంలో విల్‌కాక్స్ %తీఖఅం ాూఎ% 2016 పోటీల్లో పాల్గొంది. పోటీలో భాగంగా అమెరికా పశ్చిమ తీరం నుంచి బయలుదేరి తూర్పు తీరానికి చేరుకోవాలి. 4,400 మైళ్ల దూరాన్ని 18 రోజుల్లో అలవోకగా పూర్తి చేసింది విల్‌కాక్స్. సైక్లిస్టులు ధరించే ప్రత్యేకమైన దుస్తులు లేకుండా, సాధారణ డ్రెసింగ్‌తో పోటీపడ్డ ఆమె గెలుపును చూసి అందరూ ఆశ్చర్యపోయారు. ఈ రైడ్‌ను పూర్తి చేసిన తొలి మహిళగా, గెలిచిన మొదటి అమెరికన్‌గా రికార్డ్ సృష్టించింది. ఆ తర్వాత లెక్కలేనన్ని సైకిల్ రైడ్స్‌లో గెలిచింది. ఎంత గెలిచినా ప్రపంచ సైకిల్ యాత్ర చేయాలన్న కోరిక తీరలేదు. ఆ లక్ష్యం కోసం ప్రణాళికలు రూపొందించుకుని సాగుతున్న విల్‌కాక్స్, కమన్ జోడీ 2017లో విడిపోయింది. ఉత్సాహంగా సాగిన వాళ్ల ప్రయాణానికి బ్రేక్ పడింది.

### ప్రపంచ యాత్ర

కమన్‌తో ప్రేమ చెడినా అతని వల్ల అలవడిన సైకిల్ రైడ్‌ని విల్‌కాక్స్ వదిలిపెట్టలేదు. చికాగో నగరంలో మే 26న ప్రపంచ సైకిల్ యాత్రను మొదలుపెట్టింది. 1,268 కిలోమీటర్ల దూరంలో ఉన్న న్యూయార్క్ చేరుకొని తొలి లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తిచేసింది. ఆ తర్వాత ఐరోపా యాత్ర కోసం విమానంలో బయలుదేరి పోర్చుగల్‌లో వాలింది. అక్కడి నుంచి తూర్పు దిశగా సవారీ చేస్తూ స్పెయిన్, ఫ్రాన్స్, బెల్జియం, నెదర్లాండ్, జర్మనీ, స్విట్జర్లాండ్, ఇటలీ, ఆస్ట్రియా, స్లొవేకియా, క్రొయేషియా, బోస్నియా, సెర్బియా, బల్గేరియా, టర్కీ, జార్జియా దేశాల మీదుగా సైకిల్ యాత్ర కొనసాగించింది. రెండో దశలో 7,683 కిలోమీటర్ల భారీ దూరాన్ని సులభంగా దాటేసింది. అంతే ఆత్మవిశ్వాసంతో ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో అడుగుపెట్టింది. జూలై మాసమంతా ఆ దేశంలోనే గడిపింది. తర్వాత న్యూజిలాండ్‌కు చేరుకొని వారంలో అక్కడ పర్యటన ముగించింది. అక్కడి నుంచి ఉత్తర అమెరికా బయలుదేరింది. అలస్కాలోని ఆంకోరేజ్ నుంచి సైకిల్ యాత్ర ప్రారంభించింది. ఆంకోరేజ్ నుంచి పశ్చిమ కెనడాకు దిగువగా తీర ప్రాంతంలో సైకిల్ యాత్ర సాగిస్తూ లాస్ ఏంజెల్స్ మీదుగా మొట్టమొదట తాను బయలుదేరిన చికాగోకు చేరుకుంది. ఇలా సెప్టెంబర్ 11న ప్రపంచ సైకిల్ యాత్రను ముగించింది.

### ప్రేమ యాత్ర

108 రోజుల 12 గంటల 12 నిమిషాల సుదీర్ఘమైన ప్రయాణంలో 18,125 మైళ్లు ప్రయాణించింది విల్‌కాక్స్! రోజుకు సగటున 166 మైళ్ల దూరం ప్రయాణం చేసిందంటే ఆమె సంకల్ప బలాన్ని అర్థం చేసుకోవచ్చు. కొండ ప్రాంతాలు, ఎగుడు దిగుడు దారుల్లోనూ మొక్కవోని దీక్షతో ప్రయాణం సాగించింది. మంచి రోడ్డు మార్గం ఉన్న రోజు 200 మైళ్ల దూరాన్ని అలవోకగా సైక్లింగ్ చేశానని విల్‌కాక్స్ చెప్పుకొచ్చింది. ఈ సుదీర్ఘ ప్రయాణంతో సైకిల్‌పై ప్రపంచాన్ని వేగంగా చుట్టొచ్చిన మహిళగా ఆమె ప్రపంచ రికార్డు నెలకొల్పింది. స్కాటిష్ సైక్లిస్ట్ జెన్నీ గ్రహమ్ ఆరేండ్ల క్రితం%౫ో% 124 రోజుల 11 గంటలు సైకిల్‌పై ప్రయాణించి గిన్నిస్ రికార్డులకెక్కింది. ఆ రికార్డుని విల్‌కాక్స్ అధిగమించి చరిత్రకెక్కింది. 38 సంవత్సరాల వయసులో ఈ రికార్డ్ సాధించడం మరో అద్భుతం.

### సైకిల్ సవారీ అంటే సుదూర

ప్రయాణమే కాదు.. అదో సాహసం. ఎత్తయిన పర్వతాలు, లోతట్టు ప్రాంతాలు, మంచు ఎడారులు, తుఫానులు, దుర్గమ అరణ్యాలు, నదులు దాటేందుకు ఎన్నో సాహసాలు చేస్తూ రాత్రీ పగలు ప్రయాణించాలి. అలసట తప్ప భీతి లేని ఈ ప్రయాణంలో ఆమెకు మరో తోడు దొరికింది. రిగులే అనే ఫొటో జర్నలిస్ట్‌ని వివాహమాడింది. ఆయన కూడా ఆమెతో కలిసి సైకిల్ రైడ్ మొదలుపెట్టాడు. విల్‌కాక్స్ సైకిల్ యాత్రలను డాక్యుమెంటరీలు తీసి భార్యపై ప్రేమను చాటుకున్నాడు.

### హిమాలయాల కన్నా ఎత్తు

సముద్రాలు, అగ్ని పర్వతాలు, ఎడారులతో ఉన్న భూమిపై ఒకచోట నుంచి బయలుదేరి ప్రపంచమంతా సైకిల్‌పై చుట్టి రావడం సాధ్యం కాదు. కాబట్టి, గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సైకిల్ యాత్రికులకు కొన్ని మినహాయింపులు ఇచ్చింది. ఒక ఖండం నుంచి మరో ఖండానికి ప్రయాణించడానికి ఇతర ప్రయాణ మార్గాలు ఎంచుకునే వెసులుబాటు కల్పించింది. కానీ, మొత్తం యాత్ర 18,000 మైళ్ల దూరానికి తగ్గ కూడదు. ఉత్తర, దక్షిణ ధృవ సమీప ప్రాంతాల మధ్య సైకిల్ యాత్ర కొనసాగించాలనే నిబంధనా ఉంది. ఈ షరతులకు అనుగుణంగా తన ప్రపంచ యాత్ర లక్ష్యాన్ని నిర్దేశించుకుని సునాయాసంగా విల్‌కాక్స్ లక్ష్యం చేరుకుంది. గిన్నిస్ రికార్డులకెక్కింది. విల్‌కాక్స్ ప్రపంచ యాత్ర ద్వారా దూరంతోపాటు భూగోళాన్ని కింది నుంచి పైకి ఎగబాకిందని చెప్పాలి. అలా గుండ్రంగా ఉన్న భూమిపై ఆమె 6,29,880 అడుగుల ఎత్తుకు సైకిల్‌పై ఎగబాకింది! ఈ ఎత్తు హిమాలయాల కంటే 21 రెట్లు ఎక్కువన్నమాట. ఆశ్చర్యంగా ఉంది కదా!

# దంత సమస్యలకు దంత్ కాంతి ఒక దివ్యౌషధం.. ఇంటర్నేషనల్ జర్నల్‌లో కీలక విషయాలు!




మీరు ఏ టూత్‌పేస్ట్ వాడతారు? ఇది మీకు ఏ రకమైన టూత్‌పేస్ట్ అవసరమో దానిపై ఆధారపడి ఉంటుంది. దంత్ కాంతి టూత్‌పేస్ట్‌పై జరిగిన పరిశోధనలో ఆయుర్వేద పద్ధతిలో దంతాలను ఆరోగ్యంగా ఉంచే అన్ని లక్షణాలు దీనికి ఉన్నాయని పేర్కొంది. పతంజలి పరిశోధనా సంస్థ చేసిన పరిశోధనలో ఈ టూత్‌పేస్ట్ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. దంతాలను శుభ్రం చేసుకోవడం నుండి అనేక చిన్న సమస్యలను పరిష్కరించడం వరకు, మనం టూత్‌పేస్ట్‌ను ఉపయోగిస్తాం. ప్రస్తుతం మార్కెట్లో చాలా కంపెనీల టూత్‌పేస్టులు అందుబాటులో ఉన్నాయి. ఆరోగ్యంగా ఉండాలంటే కొందరు దంతాల ఆరోగ్యానికి ఇది ఉత్తమమని పేర్కొంటున్నారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా, పతంజలి దంత్ కాంతి టూత్‌పేస్ట్ ప్రజల ఎంపికగా ఉంది. ఆయుర్వేద లక్షణాల వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా, ఇప్పుడు చాలా మంది దీనిని ఉపయోగిస్తున్నారు. ఈ విషయంలో ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ మల్టీ-డిస్‌ప్లే ఎడ్యుకేషన్ రీసెర్చ్‌లో ఒక అధ్యయనం కూడా ప్రచురించింది. ఇది దంత్ కాంతి ఇతర టూత్‌పేస్ట్‌ల కంటే మెరుగైనదని, ప్రజలలో దాని డిమాండ్ కూడా పెరుగుతోందని పేర్కొంది. మంచి దంత ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పతంజలి దంత్ కాంతి ఉత్తమమైనది. ఇది అనేక చిన్న దంత సమస్యలను కూడా సులభంగా నయం చేస్తుంది. మీ దంతాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే మీరు దానిని ఉపయోగించాలి. దంతాలు మెరుస్తూ ఉండటం వల్ల దుర్వాసన, దంతాలలో క్రిమికీటకాలను నివారిస్తుంది. ఇది దంతాల బలహీనతకు, దంతాల పసుపు రంగుకు చికిత్స చేస్తుందని పేర్కొంది. ప్రత్యేకత ఏమిటంటే దంత్ కాంతి టూత్‌పేస్ట్ ఆయుర్వేద సూత్రాల ఆధారంగా తయారు చేయడం జరిగింది. ఇందులో ఆయుర్వేద మూలికలను ఉపయోగించారు. దంత్ కాంతితో పోటీ పడటానికి, బహుళజాతి కంపెనీలు కూడా ఆయుర్వేద టూత్‌పేస్ట్‌ను మార్కెట్లోకి విడుదల చేయాల్సి వచ్చింది. ఇతర టూత్‌పేస్టుల కంటే దంత్ కాంతి టూత్‌పేస్ట్ ఎక్కువగా అమ్ముడవుతోందని పరిశోధనలు చెబుతున్నాయి. అది అందుబాటులో లేని చాలా ప్రదేశాలలో, అక్కడ నివసించే ప్రజలు దానిని దూరం నుండి కొంటారు. దంత్ కాంతి అమ్మకాలు అనేక కోట్లు పెరిగాయని పరిశోధన పేర్కొంది. ఇతర టూత్‌పేస్ట్‌లతో పోలిస్తే ప్రజలు దంత్ కాంతిని ఉపయోగించడానికి ఇష్టపడతారు. దీనికి ప్రధాన కారణం ఇది పూర్తిగా ఆయుర్వేద, దేశీయమైనది. దాంత్ కాంతి టూత్‌పేస్ట్‌లో వేప, లవంగం, అకేసియా, పుదీనా వంటి సహజ పదార్థాలు చేర్చడం జరిగింది. ఇది దంతాల రక్షణకు, అందం రెండింటికీ ప్రభావవంతంగా ఉంటుంది. దంత్ కాంతి మంచి ప్రయోజనాల కారణంగా, దాని మార్కెట్ వాటా కూడా పెరుగుతోంది. ఇది 11% మార్కెట్ వాటాను కలిగి ఉంది. దాని ఆయుర్వేద పదార్థాల కారణంగా ఇతర పెద్ద బ్రాండ్‌ల కంటే మెరుగ్గా రాణిస్తోంది. అందుకే దంత్ కాంతికి డిమాండ్ పెరుగుతోంది. 41% మంది వినియోగదారులు దంత్ కాంతిని దాని ఆయుర్వేద పదార్థాల కారణంగా ఉపయోగిస్తున్నారు. 89% మంది వినియోగదారులు పతంజలి పట్ల బ్రాండ్ విధేయతను కలిగి ఉన్నారు. బ్యాక్టీరియాతో పోరాడటానికి, బలమైన దంతాలను పొందడానికి ఇతర కంపెనీల టూత్‌పేస్ట్ కంటే దంత్ కాంతి మంచిది. అందుకే ప్రజలు దీనిని ఉపయోగిస్తున్నారు. 32% కస్టమర్లు తమ స్వంత అభీష్టానుసారం కొనుగోలు చేస్తున్నారు. అయితే 26% కొనుగోలు నిర్ణయం తల్లిదండ్రులచే ప్రభావితమవుతుంది. దంత్ కాంతి దంతాలపై ఎలాంటి దుష్ప్రభావాలను కలిగించదు. ఈ కారణంగా, ప్రజలలో దీని డిమాండ్ నిరంతరం పెరుగుతోంది

# హోమ్‌లోన్ తీసుకుంటున్నారా? అప్లయ్ చేసే ముందు ఈ జాగ్రత్తలు పాటించడం మస్ట్..!







ఇల్లు కొనడం అనేది భారతదేశంలోని మధ్య తరగతి ప్రజలకు ఓ చిరకాల కోరిక. ఏళ్లుగా పొదుపు చేసుకున్న డబ్బుతో పాటు హోమ్ లోన్స్ తీసుకుని మరీ సొంతింటి కలను నెరవేర్చుకుంటూ ఉంటారు. అయితే హోమ్ లోన్స్ చెల్లింపు అనేది దీర్ఘకాలికంగా ఉంటుంది. కాబట్టి వడ్డీ విషయంలో ఒక్క శాతం తగ్గినా పెద్ద మొత్తంలో లాభం పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో హోమ్ లోన్ తీసుకునే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో? తెలుసుకుందాం. మీకు రుణం మంజూరు చేయాలంటే బ్యాంకులు ముఖ్యంగా మీ సిబిల్ స్కోర్‌ను తనిఖీ చేస్తాయి. ఈ నేపథ్యంలో హోమ్ లోన్ తీసుకునే ముందుకు సిబిల్ వెబ్‌సైట్ లేదా ఏదైనా ఇతర అధికారికంగా ఆమోదించిన రేటింగ్ ఏజెన్సీ నుంచి మీ క్రెడిట్ హిస్టరీను డౌన్‌లోడ్ చేసుకోవాలి. మీ స్కోర్ మంచిగా ఉంటే తక్కువ వడ్డీకు రుణం పొందవచ్చు. మీకు రుణం మంజూరు చేయాలంటే బ్యాంకులు ముఖ్యంగా మీ సిబిల్ స్కోర్‌ను తనిఖీ చేస్తాయి. ఈ నేపథ్యంలో హోమ్ లోన్ తీసుకునే ముందుకు సిబిల్ వెబ్‌సైట్ లేదా ఏదైనా ఇతర అధికారికంగా ఆమోదించిన రేటింగ్ ఏజెన్సీ నుంచి మీ క్రెడిట్ హిస్టరీను డౌన్‌లోడ్ చేసుకోవాలి. మీ స్కోర్ మంచిగా ఉంటే తక్కువ వడ్డీకు రుణం పొందవచ్చు.

1 / 5

హోమ్ లోన్ తీసుకునే ముందు క్రెడిట్ కార్డు బిల్లులు, ఈఎంఐలు లేదా ఇతర రుణాలు ఏవైనా బకాయిలు ఉంటే వాటిని వాటి గడువు తేదీలలోపు చెల్లించాలి. ఈ చెల్లింపులు మిస్ అయితే మీ క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది. హోమ్ లోన్ తీసుకునే ముందు క్రెడిట్ కార్డు బిల్లులు, ఈఎంఐలు లేదా ఇతర రుణాలు ఏవైనా బకాయిలు ఉంటే వాటిని వాటి గడువు తేదీలలోపు చెల్లించాలి. ఈ చెల్లింపులు మిస్ అయితే మీ క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది.

2 / 5

మీకు క్రెడిట్ కార్డులు ఉంటే మీ వినియోగ నిష్పత్తిని మీ క్రెడిట్ పరిమితిలో 50 శాతం కంటే తక్కువగా ఉంచడానికి ప్రయత్నించాలి. క్రెడిట్ కార్డు అధికంగా వినియోగిస్తే మీరు క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది. మీకు క్రెడిట్ కార్డులు ఉంటే మీ వినియోగ నిష్పత్తిని మీ క్రెడిట్ పరిమితిలో 50 శాతం కంటే తక్కువగా ఉంచడానికి ప్రయత్నించాలి. క్రెడిట్ కార్డు అధికంగా వినియోగిస్తే మీరు క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది.

3 / 5

మీ లోన్ రీ పేమెంట్ సామర్థ్యాన్ని నిర్ణయించడానికి బ్యాంకర్లు మీ స్థిర ఆదాయ నిష్పత్తి (ఎఫ్ఓఐఆర్)ని పరిశీలిస్తారు. మీకు కొనసాగుతున్న వ్యక్తిగత రుణాలు లేదా ఇతర ఈఎంఐలు ఉంటే దరఖాస్తు చేసుకునే ముందు వాటిని ముందస్తుగా చెల్లించి మూసివేయడానికి ప్రయత్నించాలి. ఇలా చేస్తే మీ లోన్ రీపేమెంట్ సామర్థ్యం మెరుగ్గా ఉంటుంది. మీ లోన్ రీ పేమెంట్ సామర్థ్యాన్ని నిర్ణయించడానికి బ్యాంకర్లు మీ స్థిర ఆదాయ నిష్పత్తి (ఎఫ్ఓఐఆర్)ని పరిశీలిస్తారు. మీకు కొనసాగుతున్న వ్యక్తిగత రుణాలు లేదా ఇతర ఈఎంఐలు ఉంటే దరఖాస్తు చేసుకునే ముందు వాటిని ముందస్తుగా చెల్లించి మూసివేయడానికి ప్రయత్నించాలి. ఇలా చేస్తే మీ లోన్ రీపేమెంట్ సామర్థ్యం మెరుగ్గా ఉంటుంది.

4 / 5

మీరు లోన్ తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నప్పుడు బ్యాంకుల మధ్య వడ్డీ రేట్లను తరచూగా సందర్శిస్తూ ఉంటారు. అయితే మీరు వెళ్లిన ప్రతిసారీ వారు మీ క్రెడిట్ హిస్టరీ తీస్తారు. కాబట్టి మీరు బ్యాంకుల మధ్య వడ్డీ రేట్లను ఓ పది రోజుల్లో తెలుసుకుంటే మీ క్రెడిట్ హిస్టరీపై పెద్దగా ప్రభావం ఉండదు. మీరు లోన్ తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నప్పుడు బ్యాంకుల మధ్య వడ్డీ రేట్లను తరచూగా సందర్శిస్తూ ఉంటారు. అయితే మీరు వెళ్లిన ప్రతిసారీ వారు మీ క్రెడిట్ హిస్టరీ తీస్తారు. కాబట్టి మీరు బ్యాంకుల మధ్య వడ్డీ రేట్లను ఓ పది రోజుల్లో తెలుసుకుంటే మీ క్రెడిట్ హిస్టరీపై పెద్దగా ప్రభావం ఉండదు.

# రాత్రికి రాత్రే దుకాణం సర్దేసిన దుబాయ్ కంపెనీ.. పెట్టుబడిదారులకు కుచ్చుటోపీ..!



ప్రపంచవ్యాప్తంగా పెరిగిన ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో ప్రజలు పెట్టుబడి వైపు ఆసక్తి చూపుతున్నారు. కొంత మంది బ్రోకరేజ్ సంస్థల ద్వారా స్టాక్ మార్కెట్స్‌లో పెట్టుబడి పెడుతూ ఉంటారు. ఈ బ్రోకరేజ్ సంస్థలు వివిధ దేశాల నుంచి సేవలు అందిస్తూ ఉంటాయి. ఈ తరహా బ్రోకరేజ్ సంస్థ ఒకటి దుబాయ్‌లో దుకాణం ఎత్తేసింది. దీంతో పెట్టుబడిదారులు కోట్లాది రూపాయలు నష్టపోయారు. దుబాయ్ కేంద్రంగా పనిచేస్తున్న బ్రోకరేజ్ సంస్థ రాత్రికి రాత్రే దుకాణ సర్దేయడంతో పెట్టుబడిదారులు రోడ్డుపై పడ్డారు. దుబాయ్ బిజినెస్ బేలోని ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు క్యాపిటల్ గోల్డెన్ టవర్. ఈ టవర్‌లోని సూట్ 302 ఖాళీగా దర్శనమిస్తుంది. కొన్ని వారాల క్రితం ఈ సూట్ గల్ఫ్ ఫస్ట్ కమర్షియల్ బ్రోకర్లకు నిలయంగా ఉండేది. పెట్టుబడిదారులను నిండా ముంచుతూ ఇప్పుడూ ఆ సంస్థ మూసేసి నిర్వాహకులు పారిపోయారని పలు న్యూస్ ఐటమ్స్ ద్వారా కనిపిస్తుంది. గత నెల వరకు గల్ఫ్ ఫస్ట్ దుబాయ్ సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్‌లోని క్యాపిటల్ గోల్డెన్ టవర్లోని సూట్లు 302, 305 లలో దాదాపు 40 మంది ఉద్యోగులతో కార్యకలాపాలు నిర్వహించే వారు. పెట్టుబడిదారులను కోల్డ్-కాలింగ్ చేయడంతో ఫారెక్స్ పెట్టుబడులను ప్రోత్సహించడం కోసం ఉద్యోగులు పని చేశారు. దుబాయ్‌లో మూతపడిని ఈ సంస్థలో కొందరు భారతీయులు కూడా పెట్టుబడిపెట్టినట్లు తెలుస్తుంది. మొహమ్మద్, ఫయాజ్ పోయల్ కేరళకు చెందిన ప్రవాసులు వీరు గల్ఫ్ ఫస్ట్ కమర్షియల్ బ్యాంకర్స్ ద్వారా 75,000 డాలర్ల పెట్టుబడి పెట్టారు. అయితే కొన్ని రోజులుగా సంస్థ గురించి ఎలాంటి ఆచూకీ లేకపోవడంతో వారు సంస్థ ఆఫీస్‌కు వెళ్లి చూసి షాక్ అయ్యారు. ముఖ్యంగా ఈ సంస్థలోని ఉద్యోగులు పెట్టుబడిదారులకు ఫోన్ చేసి తక్కువ ప్రారంభ పెట్టుబడితో పెద్ద స్థాయిలో లాభాలు వస్తాయని పేర్కొని పెట్టుబడులు పెట్టాలని కోరుతున్నారు. మొదట్లో భారీ స్థాయిలో లాభాలు రావడంతో పెట్టుబడికి ముందుకు వచ్చారు. అలాగే మొదట్లో పెట్టుబడిదారులకు నమ్మకం కలిగించేందుకు పెట్టుబడులపై వచ్చిన లాభాలు కూడా ఉపసంహరించుకునే అవకాశాన్నికూడా కల్పించింది. అయితే క్రమేపి పెట్టుబడులను ఉపసంహరించుకునేందుకు వీలు లేకుండా చేసి ప్రమాదకర ట్రేడ్స్‌లో పెట్టుబడి పెట్టేలా చేశారని వాపోతున్నారు. సిగ్మా-వన్ క్యాపిటల్ ద్వారా పెట్టుబడి పెట్టమని గల్ఫ్ ఫస్ట్ కమర్షియల్ బ్రోకర్స్ క్లయింట్లను ప్రోత్సహిస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఈ బ్రోకరేజ్ సంస్థ ద్వారా జీవితకాల పొదుపు పథకాల్లో పెట్టుబడి పెట్టిన వారు పెద్ద సంఖ్యలో నష్టపోయారని చెబుతున్నారు. ఈ కంపెనీలో దాదాపు 50,000 డాలర్లు కోల్పోయిన మొహమ్మద్ అనే మరో పెట్టుబడిదారుడు మాట్లాడుతూ గల్ఫ్ ఫస్ట్, సిగ్మా-వన్ పేర్లను పరస్పరం మార్చుకుని, ఒకే కంపెనీలాగా ఉపయోగించారని చెప్పాడు. ఈ ఘటపై అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే సిగ్మా-వన్ క్యాపిటల్కు డీఎఫ్ఎస్ఏ లేదా ఎస్‌సీఏ అధికారం లేదని నిర్ధారించారు. మొత్తం మీద ఈ దుబాయ్ కంపెనీ చాలా దేశాల్లోని పెట్టుబడిదారులు నిండా ముంచినట్లు తెలుస్తుంది.

# రైతులకు గుడ్‌న్యూస్.. పీఎం కిసాన్ డబ్బులు మళ్లీ అప్పుడే.. ఈ లిస్టులో మీ పేరుందా?



దేశంలోని లక్షలాది మంది రైతులకు ఆర్థిక చేయూతను అందించే కేంద్ర ప్రభుత్వ పథకం, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి. ఈ పథకం కింద అర్హులైన రైతులకు ఏటా రూ. 6,000 చొప్పున మూడు విడతలుగా (ఒక్కొక్కటి రూ. 2,000) నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ చేస్తారు. ఇప్పటికే 19 విడతలు విడుదల కాగా, ఇప్పుడు రైతులు 20వ విడత కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 20వ విడత ఎప్పుడు విడుదల కానుంది? లబ్ధిదారులు తమ పేరును ఎలా తనిఖీ చేసుకోవాలి? వంటి పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం. పీఎం కిసాన్ పథకం 2019 ఫిబ్రవరిలో ప్రారంభమై, దేశంలోని సన్నకారు, మధ్యతరహా రైతులకు ఆర్థికంగా మద్దతు ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. ఈ పథకం ద్వారా మధ్యవర్తులు లేకుండా నేరుగా రైతుల ఖాతాలకు నగదు బదిలీ జరుగుతుంది. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రూ. 2,000 చొప్పున, ఏడాదికి మొత్తం రూ. 6,000 రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయి.

**20వ విడత ఎప్పుడు విడుదల అవుతుంది?**

పీఎం కిసాన్ పథకం కింద 19వ విడత నిధులు 2025 ఫిబ్రవరి 24న విడుదలయ్యాయి. ఈ పథకం ప్రకారం ప్రతి నాలుగు నెలలకోసారి నిధులు విడుదల అవుతాయి. ఈ లెక్కన, 20వ విడత నిధులు 2025 మే/జూన్ నెలలో విడుదలయ్యే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, ప్రభుత్వం అధికారికంగా తేదీని ప్రకటించాల్సి ఉంది. ఈసారి కూడా సుమారు 9.8 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరే అవకాశం ఉంది.

**లబ్ధిదారులు తప్పనిసరిగా చేయాల్సినవి:**

పీఎం కిసాన్ లబ్ధిదారులు అందరూ తప్పనిసరిగా తమ ఈ-కేవైసీని పూర్తి చేసుకోవాలి. ఆధార్ ఆధారిత ఈ-కేవైసీ పీఎం కిసాన్ పోర్టల్‌లో అందుబాటులో ఉంది. లేదా సమీపంలోని (కామన్ సర్వీస్ సెంటర్) ద్వారా బయోమెట్రిక్ ఆధారిత ఈ-కేవైసీని పూర్తి చేసుకోవచ్చు. మీ బ్యాంకు ఖాతాకు ఆధార్ నంబర్ లింక్ అయి ఉందో లేదో తనిఖీ చేసుకోండి. మీ భూమి రికార్డులు సరిగ్గా ఉన్నాయో లేదో, అవి ధృవీకరించబడ్డాయో లేదో చూసుకోండి. ఈ ప్రక్రియలు పూర్తి చేయకపోతే మీకు 20వ విడత నిధులు రాకపోవచ్చు.

**మీ పేరును ఎలా తనిఖీ చేసుకోవాలి?**

మీ పేరు లబ్ధిదారుల జాబితాలో ఉందో లేదో తనిఖీ చేసుకోవడానికి ఈ క్రింది దశలను అనుసరించండి:

ముందుగా, పీఎం కిసాన్ అధికారిక వెబ్‌సైట్ ను సందర్శించండి.

హోమ్‌పేజీలో "ఫార్మర్స్ కార్నర్ విభాగానికి వెళ్లండి.

అక్కడ "బెనిఫిషియరీ లిస్ట్ లేదా "నో యువర్ స్టేటస్ ఆప్షన్‌పై క్లిక్ చేయండి.

మీ రాష్ట్రం, జిల్లా, ఉప-జిల్లా, బ్లాక్ మరియు గ్రామాన్ని ఎంచుకోండి.

"గెట్ రిపోర్ట్ లేదా "గెట్ డేటా పై క్లిక్ చేయండి.

ఇప్పుడు మీ పేరు లబ్ధిదారుల జాబితాలో ఉందో లేదో తనిఖీ చేసుకోవచ్చు. ఏదైనా సందేహాలుంటే, పీఎం కిసాన్ హెల్ప్‌లైన్ నంబర్లు 155261 లేదా 011-24300606 కు కాల్ చేయవచ్చు ఈమెయిల్ చేయవచ్చు.

# రిటైర్మెంట్ తర్వాత ప్రతి నెలా ఆదాయం.. వారికి ఆ పథకంతో వరం



ఉద్యోగ విరమణ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత కీలకమైన, తప్పనిసరి అయిన ఘట్టం. ఉద్యోగం చేసేటప్పుడు ప్రతి నెలా ఆదాయం పొందుతారు. విరమణ తర్వాత అది ఆగిపోతుంది. వయసు పైబడడంతో అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఆదాయం తగ్గిపోవడంతో పాటు వైద్య ఖర్చులు పెరుగుతాయి. ఇలాంటి సమయంలో చక్కని ప్రణాళిక వేసుకుంటే విశ్రాంత జీవితాన్ని సంతోషంగా గడపొచ్చు. ఉద్యోగ విరమణ తర్వాత ఆర్థిక స్థిరత్వం కొరుకునే సీనియర్ సిటిజన్లకు కేంద్రం ప్రభుత్వం సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్ సీఎస్ఎస్) అనే పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. దీని ఉపయోగాలు, ఇతర వివరాలు ఇలా ఉన్నాయి. సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ ద్వారా అనేక ప్రయోజనాలు కలుగుతాయి. ఇది ప్రభుత్వ మద్దతు కలిగిన ఫిక్స్ డ్ డిపాజిట్ పథకం. సీనియర్ సిటిజన్లకు హామీ ఇచ్చిన రాబడిని అందిస్తుంది. ఈ పథకంలో చేరడానికి 60 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసున్నవారు అర్హులు. సూపర్ యాన్యుయేషన్, వీఆర్ఎస్, స్పెషల్ వీఆర్ఎస్ కింద పదవీ విరమణ చేస్తే 55 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు చేరవచ్చు. రిటైర్డ్ డిఫెన్స్ సర్వీసెస్ సిబ్బందికి 50 ఏళ్ల నుంచే అవకాశం కల్పించారు. వ్యక్తిగతంగా లేదా జీవిత భాగస్వామితో కలిసి ఎస్సీఎస్ఎస్ ఖాతాను తీసుకోవచ్చు. కనీసం రూ.1000, గరిష్టంగా రూ.30 లక్షల వరకూ డిపాజిట్ చేయవచ్చు. ఖాతా కాల పరిమితి ఐదేళ్లు ఉంటుంది. అవసరమైతే మరో మూడేళ్లు పొడిగించుకోవచ్చు. ఏటా ఏప్రిల్, జూలై, అక్టోబర్, జనవరి నెలల మొదటి పనిదినంలో వడ్డీని చెల్లిస్తారు. ఆ సమయంలో క్లెయిమ్ చేసుకోకపోతే వడ్డీ పెరగదు. కొన్ని సమయాల్లో నిబంధనలకు లోబడి ఏడాది తర్వాత ఖాతాను మూసివేయవచ్చు. ఈ పథకం వల్ల వడ్డీతో పాటు కొన్ని ఇతర ప్రయోజనాలు లభిస్తాయి. సీనియర్ సిటిజన్ (తల్లి) కు పన్ను మినహాయింపులు అందజేస్తారు. దీనిలో పెట్టుబడికి సెక్షన్ 80 సీ కింద ఏడాదికి రూ.1.50 లక్షల వరకూ మినహాయింపు ఇస్తారు. అయితే వడ్డీ రూపంలో వచ్చే ఆదాయానికి పన్ను కట్టాలి. దీనిలోనూ రూ.50 వేల వరకూ పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. కాగా.. ఈ పథకంలో పెట్టుబడి కోసం కుమారుడు లేదా కుమార్తె తమ సీనియర్ సిటిజన్ తల్లికి ఇచ్చే బహుమతి ఏదైనా ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 56 ప్రకారం పన్ను రహితంగా ఉంటుంది. ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులు, పోస్టాఫీసుల్లో చాలా సులభంగా ఎస్సీఎస్ఎస్ ఖాతాలను తెరవొచ్చు. ముందుగా సమీపంలోని బ్రాంచ్ కు వెళ్లి, దరఖాస్తు ఫారంలో వివరాలు నింపాలి. మీ పాన్ కార్డు, పాస్ పోర్టు సైజు ఫొటో, చిరునామా రుజువులు అందజేయాలి. ఖాతాలో రూ.లక్ష కంటే తక్కువ డిపాజిట్ చేస్తే నగదు అందజేయవచ్చు. ఆ పరిమితి దాటితే చెక్కు ద్వారా సొమ్ము అందజేయాలి. ఖాతా తెరిచిన తర్వాత మీకు పాస్ పుస్తకం అందజేస్తారు.

# భారతదేశ ఆయుధాలపై ప్రపంచ దేశాల ఆసక్తి.. గణనీయంగా పెరిగిన ఎగుమతులు



భారతదేశంలో తయారీ రంగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్, ఇండియా పరస్పర సైనిక చర్యతో ఇండియా పవర్ ఏంటో? ప్రపంచ దేశాలకు తెలిసింది. దీంతో చాలా దేశాలు భారతదేశంలో తయారయ్యే రక్షణ రంగ ఉత్పత్తుల కొనుగోలుకు ముందుకు వస్తున్నాయి. ఆపరేషన్ సింధూర్ ఎఫెక్ట్ వల్లే కాకుండా ముందు నుంచే అంటే ఓ పదేళ్ల నుంచే రక్షణ రంగ ఉత్పత్తులు భారీగా పెరుగుతున్నాయి. భారతదేశంలో గత 11 సంవత్సరాల్లో దాదాపు 100 దేశాలకు భారతదేశం చేసిన రక్షణ ఎగుమతులు 34 రెట్లు పెరిగాయి, 2014 ఆర్థిక సంవత్సరంలో రూ.686 కోట్ల నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో రూ.23,622 కోట్లకు చేరుకున్నాయి. ముఖ్యంగా పారిశ్రామిక లైసెన్సింగ్ విధానాన్ని సరళీకృతం చేయడం, లైసెన్స్ పాలన నుంచి భాగాలను తొలగించడం, పరికరాల ఎగుమతులకు నియమాలను సడలించడం వంటి అనేక విధాన చర్యలు భారతదేశం రక్షణ పరికరాల నికర దిగుమతిదారు నుంచి ఎగుమతిదారుగా మారడానికి దోహదపడ్డాయని నిపుణులు పేర్కొంటున్నారు. దేశ రక్షణ పరికరాలు తాజా సాంకేతిక పరిజ్ఞానంతో బాగా అనుసంధానించి ఉండడం వల్ల భారతదేశ రక్షణ ఎగుమతులు ప్రస్తుతం ఉన్న దానికంటే చాలా ఎక్కువ వేగంతో పెరుగుతాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 2025 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ రక్షణ ఎగుమతులు రికార్డు స్థాయిలో రూ.23,622 కోట్లకు పెరిగాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.21,083 కోట్ల నుంచి 12 శాతం పెరిగి ఈ స్థాయికు చేరాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత 2026 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ రక్షణ రంగ ఎగుమతులు రూ.30,000 కోట్లు దాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2029 నాటికి రక్షణ ఎగుమతులను రూ.50,000 కోట్లకు పెంచాలని రక్షణ మంత్రిత్వ శాఖ లక్ష్యంగా పెట్టుకుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. గతంలో భారతదేశం రక్షణ రంగ ఉత్పత్తుల కోసం ఎక్కువగా దిగుమతులపై ఆధారపడేది. అయితే గత పదేళ్లల్లో ప్రభుత్వ చర్యలతో ఎగుమతులు చేసే స్థాయికు ఎదిగింది. గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 80 దేశాలకు భారతదేశ తయారీ రక్షణ రంగ ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయని రక్షణ మంత్రిత్వ శాఖ ఏప్రిల్ 1న ఒక ప్రకటనలో తెలిపింది. భారతదేశంలో బ్రహ్మోస్‌తో పాటు ఇతర బాలిస్టిక్ క్షిపణులైన కే4, కే15, ఆర్టిలరీ గన్స్, టెక్ ఎనేబుల్డ్ రైఫిల్స్ ఇతర దేశాలను ఆకర్షిస్తున్నాయని నిపునులు చెబుతున్నారు .రక్షణ మంత్రిత్వ శాఖ ఏప్రిల్ నెలలో విడుదల చేసిన ప్రకటనలో రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలు 2025 ఆర్థిక సంవత్సరంలో తమ ఎగుమతుల్లో 42.9 శతం గణనీయమైన పెరుగుదలను చూపించాయని పేర్కొంది. 2025 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఎగుమతుల్లో ప్రైవేట్ రంగంతో పాటు డీపీఎస్‌యూలు వరుసగా రూ.15,233 కోట్లు, రూ.8,389 కోట్లు వాటాను సాధించాయి. అయితే 2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గణాంకాలు వరుసగా రూ.15,209 కోట్లు, రూ.5,874 కోట్లుగా ఉన్నాయి. ముఖ్యంగా రక్షణ ఎగుమతులు 21 రెట్లు పెరిగాయి. 2004-14 దశాబ్దంలో రూ.4,312 కోట్ల నుండి 2014-24 దశాబ్దంలో రూ.88,319 కోట్లకు పెరిగాయి.

# నో కాస్ట్ ఈఎంఐ వల్ల లాభమా..? నష్టమా..? నిపుణులు చెప్పే అసలు సత్యాలివే..!




ప్రస్తుత రోజుల్లో చాలా బ్యాంకులతో పాటు ఆర్థిక సంస్థలు నో కాస్ట్ ఈఎంఐ ఆప్షన్ ద్వారా వినియోగదారులకు రుణాలు మంజూరు చేస్తున్నాయి. అయితే ప్రపంచంలో ఏ వ్యాపారి కూడా నష్టానికి వ్యాపారం చేయాలని అనుకోడు. ఇది చాలా ప్రాథమిక సూత్రం. కానీ ఎలాంటి వడ్డీ లేకుండా బ్యాంకులు నో కాస్ట్ ఈఎంఐ రుణాలు ఎందుకు మంజూరు చేస్తున్నాయి? ఈ రుణాలు తీసుకోవడం వల్ల లాభమా? నష్టమా? అనే విషయాలు చాలా మందికి తెలియదు. నో-కాస్ట్ ఈఎంఐ స్కీమ్స్ ద్వారా స్మార్ట్‌ఫోన్, రిఫ్రిజిరేటర్ వంటి గృహోపకరణాలు ఎక్కువ మంది కొంటున్నారు. గృహోపకరణాలకు ఒకేసారి ఎక్కువ సొమ్ము చెల్లించకుండా తక్కువ డౌన్ పేమెంట్‌తో వస్తువులను సొంతం చేసుకుంటున్నారు. ముఖ్యంగా ఎలాంటి అదనపు వడ్డీ లేకుండా నెలవారీ చెల్లింపులు చేయడానికి సౌకర్యవంతమైన ఎంపికగా చాలా మంది భావిస్తున్నారు. నో కాస్ట్ ఈఎంఐలు క్రెడిట్ బ్యూరోలకు నివేదిస్తారు కాబట్టి ఈ విధానం క్రెడిట్ ప్రొఫైల్‌ను నిర్మించడంలో కూడా సహాయపడుతుంది. అయితే ఈఎంఐ చెల్లింపులతో జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఈఎంఐ మిస్ అయితే వడ్డీ చెల్లించాల్సి రావడంతో పాటు మీ సిబిల్ స్కోర్ పడిపోయే ప్రమాదం ఉంది. అయితే చాలా వరకు నో కాస్ట్ ఈఎంఐకు పడే వడ్డీ వడ్డీని సాధారణంగా విక్రేత, ఓఈఎంలు లేదా ఫైనాన్సింగ్ భాగస్వామి సబ్సిడీ చేస్తారు లేదా ఉత్పత్తి ధరలో పొందుపరుస్తారు. చాలా మంది యువత కొత్తగా క్రెడిట్ కార్డు తీసుకుంటే నో కాస్ట్ ఈఎంఐ వైపు ఆకర్షితులవుతున్నారు. ఎందుకంటే క్రెడిట్ సులభంగా అందుబాటులో ఉండడంతో పాటు సకాలంలో ఈఎంఐలు చెల్లిస్తే క్రెడిట్ స్కోర్‌ను మెరుగు అవుతుంది. కొన్ని సందర్భాల్లో నో కాస్ట్ ఈఎంఐలు ప్రతికూలంగా మారవచ్చు. మీరు తరచుగా వివిధ ప్లాట్‌ఫామ్‌లలో నో-కాస్ట్ ఈఎంఐ ఎంపికలను ఉపయోగిస్తుంటే మీ క్రెడిట్ నివేదికలో మీకు అనేక ఓపెన్ లోన్ ఖాతాలు కనిపించవచ్చు. ఇది మీ క్రెడిట్ నివేదికలో మల్టీ ఓపెన్ క్రెడిట్ లోన్స్‌లా కనిపిస్తాయి. తద్వారా మీ క్రెడిట్ స్కోర్ తగ్గిపోయే ప్రమాదం ఉంది. తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని అంచనా వేసుకుని నో కాస్ట్ ఈఎంఐ తీసుకుంటే లాభమని, ఈఎంఐ చెల్లింపు మిస్ అయితే మాత్రం చాలా నష్టపోవాల్సి వస్తుందని పేర్కొంటున్నారు.

## ఇక మొదలెడదామా.. 'ఉస్తాద్ భగత్‌సింగ్' అప్‌డేట్..

ఇంటర్నెట్‌డెస్క్: పవన్ కల్యాణ్ అభిమానులు ఎదురుచూస్తున్న సినిమాల్లో 'ఉస్తాద్ భగత్‌సింగ్' ఒకటి. హరీశ్ శంకర్ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా అప్‌డేట్స్ కోసం అభిమానులు ఎన్నో రోజులుగా ఆసక్తి కనబరుస్తున్నారు. తాజాగా వారికి గుడ్‌న్యూస్ చెప్పింది టీమ్. త్వరలోనే దీని షూటింగ్ పునఃప్రారంభం కానున్నట్లు తెలిపింది. "పవన్‌కు సంబంధించిన బెస్ట్ పాత్రను సెలబ్రేట్ చేసుకోవడానికి సిద్ధం కండి. ఉస్తాద్ భగత్‌సింగ్' చాలా సంవత్సరాలు గుర్తుండిపోయే చిత్రం. త్వరలోనే కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. మరిన్ని అప్‌డేట్స్ కోసం వేచి ఉండండి" అంటూ పోస్టర్ విడుదల చేసింది. పవన్ కల్యాణ్‌కు సంబంధించిన సన్నివేశాలు చిత్రీకరించనున్నట్లు అర్థం వచ్చేలా ఆ పోస్టర్‌ను డిజైన్ చేశారు. దీన్ని షేర్ చేసిన హరీశ్ శంకర్.. 'ఇక మొదలెడదాం..' అని క్యాప్షన్ పెట్టారు. పవన్‌కల్యాణ్ రాజకీయాల్లో బిజీగా ఉండడంతో కొన్ని నెలలు సినిమా షూటింగ్‌లకు విరామం ఇచ్చారు. ఇటీవలే తిరిగి షూటింగ్‌లలో పాల్గొంటున్నారు. ఈ క్రమంలోనే తాజాగా 'హరిహర వీరమల్లు'ను పూర్తి చేశారు. ఇప్పుడు 'ఉస్తాద్ భగత్‌సింగ్' సెట్స్‌లో అడుగుపెట్టనున్నారు. దీంతో ఆయన అభిమానులు సంబర పడుతున్నారు. 'గబ్బర్‌సింగ్' తర్వాత పవన్ కల్యాణ్ - హరీశ్ శంకర్ కాంబోలో రూపొందుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన శ్రీలీల నటిస్తున్నారు. దేవీశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.





## జాన్వీని విపరీతంగా ట్రోల్ చేశారు కానీ..: దర్శకుడు వ్యాఖ్యలు

జాన్వీ కపూర్ ఇషాన్ ఖట్టర్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'హెూమ్‌బౌండ్' నీరజ్ ఘయ్వాన్ దర్శకత్వంలో ఇది రూపుదిద్దుకుంది. ఈ చిత్రాన్ని ఉద్దేశించి తాజాగా దర్శకుడు నీరజ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. జాన్వీకపూర్ ఇప్పటివరకు ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నారని ఆయన అన్నారు. సినిమా విడుదలయ్యాక ఆమెకు ఎంతో గుర్తింపు వస్తుందన్నారు. సినిమా కోసం ఆమె ఎంతో కష్టపడిందని చెప్పారు. "జాన్వీకపూర్ ఇప్పటివరకూ ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నారు. ఆమె నటనను ఉద్దేశించి చాలామంది ట్రోల్స్ చేశారు. కానీ, ఈ సినిమా విడుదలయ్యాక ప్రేక్షకులు ఆమెను ఎంతగానో ప్రశంసిస్తారు. ఆమెలోని నిజమైన నటిని గుర్తిస్తారు. ఆమె సామర్థ్యాన్ని తెలుసుకుంటారు" అని నీరజ్ తెలిపారు. "ఈ సినిమా కోసం జాన్వీకపూర్‌ను ఎంచుకోవాలని ముందునుంచే అనుకున్నాను. ఆమెకు కథ చెప్పగానే ఎంతో నచ్చేసింది. మా టీమ్‌లో భాగమయ్యేందుకు అంగీకరించింది. అయితే, ఇదొక సీరియస్ స్టోరీ. సామాజిక-రాజకీయ నేపథ్యంలో రూపొందిన ఈ కథపై మరింత పట్టు రావడం కోసం అంబేద్కర్ రచించిన 'ది యానిహిలేషన్ ఆఫ్ కాస్ట్' పుస్తకాన్ని ఆమెకు అందించాను. కథను పూర్తిగా అర్థం చేసుకున్న ఆమె పాత్రలో ఒదిగిపోయింది" అని ఆయన వెల్లడించారు. ఇదే ఇంటర్వ్యూలో పాల్గొన్న చిత్ర నిర్మాత కరణ్ జోహార్ (%ఖుతీఖఅ జీశీష్ణుతీ%) జాన్వీకపూర్ కెరీర్ గురించి మాట్లాడారు. ఆమె ఎదుగుదల చూస్తుంటే తనకు ఒక థెరపీలా ఉందని వెల్లడించారు. జాన్వీకపూర్, ఇషాన్ కలిసి నటించిన రెండో చిత్రమిది. వీరిద్దరి కాంబోలో వచ్చిన తొలి చిత్రం 'ధడక్'. 'హెూమ్‌బౌండ్' విషయానికి వస్తే.. సామాజిక - రాజకీయ నేపథ్యంలో ఈ సినిమా సిద్ధమైంది. ఓ మారుమూల గ్రామానికి చెందిన ఇద్దరు స్నేహితులు.. సమాజంలో గౌరవ మర్యాదలను పొందడం కోసం పోలీసు ఉద్యోగాన్ని సాధించాలనుకుంటారు. ఈక్రమంలోనే వారికి ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి. సమస్యల వల్ల వారి మధ్య అనుబంధం దెబ్బతింటుంది. చివరకు వారు అనుకున్న లక్ష్యాన్ని సాధించగలిగారా? లేదా? అనేది ఈ సినిమా కథ. ఈ చిత్రాన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించగా.. 9 నిమిషాల పాటు స్టాండింగ్ ఒవేషన్ దక్కించుకుంది.

## ఆంటీ పాత్రలు చేయడంలో తప్పేముంది?

### 'డబ్బా రోల్స్' వివాదంపై స్పందించిన సిమ్రాన్



కోలీవుడ్ స్టార్ హీరోయిన్ సిమ్రాన్ ఇటీవల చేసిన 'డబ్బా రోల్స్' వ్యాఖ్యలు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. దీనిపై తాజాగా ఆమె మరోసారి స్పందించారు. తాను ఏ నటిని ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేయలేదని.. కానీ తనతో ఒక నటి చేసిన వ్యాఖ్యలు తనను బాధించాయని సిమ్రాన్ తెలిపారు. ఒక అవార్డు వేడుకలో సిమ్రాన్ మాట్లాడుతూ, తాను ఇటీవల ఒక సినిమా చూసి తన సహనటికి మెసేజ్ చేశానని, అందులో ఆమె నటన బాగుందని మెచ్చుకుంటూ మెసేజ్ పంపించానని చెప్పారు. అయితే దానికి ఆ నటి, "ఆంటీ రోల్స్ చేయడం కంటే ఇది ఎంతో బెటర్" అని సమాధానం ఇచ్చిందని సిమ్రాన్ తెలిపారు. ఈ మాటలు తనను బాధించాయని, పనికిమాలిన 'డబ్బా రోల్స్'లో నటించడం కంటే ఆంటీ లేదా 25 ఏళ్ల కూతురికి తల్లి పాత్రలు చేయడం ఎంతో బెటర్ అని సిమ్రాన్ వ్యాఖ్యానించారు.

సిమ్రాన్ చేసిన 'డబ్బా రోల్స్' వ్యాఖ్యలు జ్యోతికను ఉద్దేశించే చేశారని కొందరు నెటిజన్లు కామెంట్లు చేయడం మొదలుపెట్టారు. అయితే ఈ వ్యాఖ్యలపై మరోసారి స్పందించిన సిమ్రాన్ నటి పేరును మాత్రం బయటపెట్టలేదు. సిమ్రాన్ స్పందిస్తూ, తన కోస్టార్ చేసిన కామెంట్స్ తనను ఎంతగానో బాధించాయని, ఆ బాధతోనే అవార్డుల కార్యక్రమంలో తనకు అనిపించింది చెప్పానని తెలిపారు. కెరీర్ ప్రారంభం నుంచే అప్పుడప్పుడు ఆంటీ రోల్స్ లో నటిస్తూ వచ్చానని, ఆ రోల్స్ చేయడం తనకూ ఇష్టమేనని, ఆ పాత్రల్లో నటించడంలో తప్పేముందని ప్రశ్నించారు. "నేను నా 25వ ఏటనే 'కన్నతిల్ ముతమిట్టాల్' సినిమాలో తల్లి పాత్ర చేశాను. అలాంటి పాత్రలు చేయడం నాకు చాలా ఆనందాన్నిచ్చింది. పనికిమాలిన పాత్రలు చేయకుండా, మనకు నమ్మకం ఉన్న పాత్రలు చేయాలి. ఏ పని చేసినా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి" అని సిమ్రాన్ అన్నారు. అంతేకాకుండా, సినీ పరిశ్రమలో హీరోయిన్లు ఎప్పటికీ ఒకరికొకరు స్నేహితులు కాలేరని, తనకు ఎదురైన అనుభవంతో అది మరోసారి రుజువైందని ఆమె పేర్కొన్నారు. స్నేహితులు అనుకున్నవారు కూడా కొన్ని సందర్భాల్లో తమ వ్యాఖ్యలతో బాధపెడతారని తెలిపారు. అవార్డుల కార్యక్రమంలో తాను మాట్లాడిన తర్వాత ఆ నటి తనకు మళ్లీ ఫోన్ చేసిందని, అయితే అంతకుముందు ఉన్న బంధం ఇప్పుడు లేదని సిమ్రాన్ స్పష్టం చేశారు.

## పరువాలతో పిచ్చెక్కిస్తున్న ప్రగ్యాజైస్వాల్



Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332